


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER




**Voice of the leader**

రాయలసీమలో తెలుగుదేశం ప్రభుత్వం నీళ్లు పారిస్తే.. అధికార వైసీపీ రక్తం పారిస్తోంది. జగన్మోహన్‌రెడ్డి 12 వేల కోట్ల రూపాయలతో కొత్తగా 10 ప్రాజెక్టులు అంటూ డ్రామాలు ఆడుతున్నాడు. గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులో నీళ్లంటూ రూ.3,556 కోట్ల అవినీతికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెరలేపారు. మంత్రి అవినీతికి పాల్పడుతున్నాడని జీవోలతో సహా చూపిస్తుంటే దాడికి పాల్పడుతారా? ప్రశ్నించిన నాపై రక్తం కళ్ల చూడాలనుకుంటారా? - చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2332.7 కి.మీ.**

5-8-2023 నడిచిన దూరం: **19.2 కి.మీ.**

## మన రాష్ట్రంలో ఏం జరుగుతోంది?

# దుర్మార్గునికి మరోసారి అవకాశం ఇస్తారా?



శ్రీకాళహస్తిలో చంద్రబాబు సభకు హాజరైన అశేష ప్రజానీకం

- కాళహస్తి నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని డిక్లేర్ చేసిన చంద్రబాబు
- పేదలు లేని రాష్ట్రంగా మార్చి రుణం తీర్చుకుంటా
- జగన్ లా అప్పులు చేయను... సంపద సృష్టించి పేదలకిస్తా
- జాతికోసం, దేశం కోసం పోరాడుతున్నా
- పోలీసుల్ని నేరాల్లో భాగస్తుల్ని చేస్తున్న దుర్మార్గుడు జగన్
- ధర్మం కోసం పోలీసులు తిరుగుబాటు చేయాలి
- రౌడీయిజాన్ని మట్టుబెట్టా... సీమకు శాంతినిచ్చా
- ఆత్మరక్షణ కోసం కర్రకు కర్రతోనే సమాధానం చెప్పండి

2

# గిరిజనుల అభివృద్ధికి బాటవేసింది ఎన్టీఆర్!



- మూడేళ్లలో వరికపూడిశెల పూర్తిచేస్తాం
- వినుకొండ నియోజకవర్గంలో ఐటీడీఏ తెస్తాం
- తాండాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- గిరిజనులతో ముఖాముఖిలో యువనేత లోకేష్

7

18 ఏళ్ల వయసున్న వారిని

## అసెంబ్లీకి పోటీ చేయనివ్వండి

పార్లమెంట్ స్థాయీ సంఘం సిఫారసు

- వయసుంటేనే పరిణితి, సామర్థ్యం ఉంటాయన్న వాదన సరికాదు
- నేటి ప్రపంచంలో పిన్న వయసులోనే పెద్ద అనుభవం వస్తోంది
- పిన్న వయస్కులు శాసన ప్రక్రియను పటిష్టం చేయగలరు
- యువ భారతదేశంలో యువకులను దూరంగా ఉంచడం సరికాదు

2

## పెద్దిరెడ్డి బరితెగింపుకు కారణాలేంటి?

జగన్ రెడ్డిని తక్కువచేసి చూపడమే...



- పులివెందులలో చంద్రబాబు పర్యటన దిగ్విజయం
- జగన్ రెడ్డి వైఫల్యాన్ని ఎత్తిచూపడమే లక్ష్యం
- తన, తమ్ముడి నియోజకవర్గాల్లో చంద్రబాబుని అడ్డుకోవాలి
- జగన్ కంటే తానే బెటరని నిరూపించుకోవాలి
- అన్నదమ్ముల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరలించాలి

9

**లోపలి పేజీల్లో..**


ప్రత్యర్థుల రక్తం పారించటానికి జగన్ శిబిరానిది రణభేరి: చంద్రబాబు 4

జగన్ వస్తానంటుంటే విశాఖ ప్రజలు వణికిపోతున్నారు: చంద్రబాబు 5

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన జగన్‌రెడ్డి: అచ్చెన్నాయుడు 9

టీటీడీ చైర్మన్ పదవి మళ్లీ తన కులం వ్యక్తికే కట్టబెట్టిన జగన్ 9

రాష్ట్రంలో గాడితప్పిన పోలీసు వ్యవస్థ: గవర్నర్‌కు టీడీపీ నేతల ఫిర్యాదు 11

చంద్రుడి కక్ష్యలోకి చంద్రయాన్-3 16

## మన రాష్ట్రంలో ఏం జరుగుతోంది?

# దుర్మార్గునికి మరోసారి అవకాశం ఇస్తారా?

శ్రీకాళహస్తి (చైతన్యరథం): జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నవ్యాంధ్రలో జరుగుతున్న అవినీతి, అరాచకాలు, అక్రమాలు, అఘాత్యాలు, అన్ని వ్యవస్థల విధ్వంసాన్ని గమనించి రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో ధర్మాన్ని గెలిపించేందుకు ప్రజలు కంకణబద్ధులు కావాలని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో రోడ్ షో అనంతరం చంద్రబాబు శనివారం సాయంత్రం ప్రేరణాత్మకమైన ప్రసంగం చేశారు.

తాను అధికారంలో ఉన్నంత కాలం ప్రజల కోసమే పనిచేశానని, రౌడీయిజాన్ని తుదముట్టించడంతో పాటు రాయలసీమలో శాంతిని నెలకొల్పామని... జగన్ పాలనలో రాష్ట్రంలో ఏం జరుగుతోందో ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. వ్యవస్థలన్నింటిని నాశనంచేసి జగన్‌రెడ్డి నవ్యాంధ్రలో చీకటి వాతా వరణాన్ని నెలకొల్పాడని తమ పిల్లల భవిష్యత్తు కోసం పరితపించే ప్రజలు..చైతన్యంతో వ్యవహరించి రానున్న కురుక్షేత్ర సంగ్రమంలో ధర్మంవైపు నిలబడాలని సూచించారు. నాలుగేళ్లకు పైగా జరుగుతున్న దుర్మార్గలను ప్రత్యక్షంగా గమనించి, అనుభవించిన ప్రజలు మరోసారి దుర్మార్గునికి అవకాశం ఇస్తారా? అని ప్రశ్నించారు.



### ప్రజాస్వామ్యంపై దాడి

శుక్రవారం నాడు ఉమ్మడి చిత్తూరు జిల్లా అంగళ్లు, పుంగనూరు వద్ద తనపై వైసీపీ మూకలు చేసిన దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగా చంద్రబాబు అభివర్ణించారు. తాను పుంగనూరు పట్టణంలోకి వెళ్లలేదని, కేవలం పుంగనూరు బైపాస్ వద్దకు చేరుకున్నానని... అయినా తాను పుంగనూరులోకి రావడం వల్లే హింస చెలరేగిందని వైసీపీ నేతలు, పోలీసులు అసత్యాలు పలుకుతున్నారని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పోలీసు యంత్రాంగం ప్రతిష్టను ధ్వంసం చేసే విధంగా పోలీసులను నేరాల్లో భాగస్వాములుగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత పోలీసు అధికారులు చట్టాలు, విలువలు మరిచి తొత్తులుగా మారితే న్యాయం కోసం ధర్మకోసం పరితపించే ఇతర పోలీసులు తిరుగుబాటు చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడానికి జగన్‌రెడ్డి దారితప్పి వ్యవహరిస్తున్నాడని... తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు, ఇతరులు పగలు తెలుగుదేశం జెండా పట్టుకుని... రాత్రిళ్లు ఆత్మరక్షణ కోసం కర్రలను దగ్గర పెట్టుకోవాలని... మీజోలికి ఎవరైనా వస్తే కర్రకు కర్రతోనే సమాధానం చెప్పడం తప్పేమేమి కాదని చంద్రబాబు సూచించారు.

### జగన్ లా అప్పులు చేయను

తన అవినీతి,అక్రమార్జనల కోసం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పుగా మార్చాడని...దీని ప్రభావం ప్రజలు, పిల్లల భవిష్యత్తుపై తీవ్రంగా ఉంటుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుభవంతో నవ్యాంధ్రలో పేదరికాన్నినిర్మూలించి రుణం తీర్చుకుంటానని... ఈ లక్ష్య సాధనకు తన వద్ద నిర్దిష్టమైన ఆలోచనలు, ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం నుంచి కూడా పలువురు టెక్నాలజీ రంగంలో ప్రావిణ్యత సంపాదించి కొంతమంది విదేశాల్లో కూడా తమ ప్రతిభను చూపిస్తున్నారని, అట్టి అవకాశాలు చదువుకున్న వారందరికి కల్పించడమని తన ఆశయమని ఆయన తెలిపారు.

పేదల సంక్షేమం కోసం నిధులు అవసరమని... తాను జగన్‌రెడ్డిలా అదుపు అద్దులేకుండా అప్పులు చేయనని, సంపద సృష్టితో ఆదాయాన్ని పెంచి దాన్ని పేదల సంక్షేమం కోసం వినియోగిస్తానని వివరించారు. సాంకేతికపరంగా వచ్చిన అభివృద్ధిని అవకాశంగా తీసుకుని ప్రపంచానికే సేవలందించే రాష్ట్రంగా సుపరిపాలనతో నవ్యాంధ్రను తీర్చిదిద్దుతానని... దీనివలన యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చంద్రబాబు వివరించారు.

శ్రీకాళహస్తిలో యానాదులు, చెంచులు ఎక్కువగా ఉన్నారని వారి కోసం ఐటీడీఏ పథకాలను ప్రవేశపెట్టానని తెలుపుతూ... వారితోపాటు ఎక్కువసంఖ్యలో ఉన్న మాలాలు కూడా అధికారంలోకి వచ్చాక పూర్తి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

### రక్తం తాగుతున్న జగన్

తన స్వార్థం కోసం ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేద ప్రజల రక్తం తాగుతున్నాడని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. నాసిరకం జె బ్రాండ్ మద్యాన్ని కమీషన్ల కక్కుర్తి కోసం ఏరులై పారిస్తూ పెంచిన ధరలతో పేదలను దోచుకోవడంతో పాటు అట్టి మద్యాన్ని తాగిన వారికి పిచ్చి కూడా ఎక్కిస్తూ పేదల ఆరోగ్యంతో ముఖ్యమంత్రి చెలగాటం ఆడుతున్నారని చంద్రబాబు విమర్శించారు.

### పవిత్ర శ్రీకాళహస్తిలో కూడా గంజాయి జోరు

నవ్యాంధ్రను గంజాయి రాష్ట్రంగా ప్రస్తుత ప్రభుత్వం మార్చడంతో పవిత్రమైన శ్రీకాళహస్తిలో కూడా దేవాలయం నలుమూలల గంజాయి నిరంతరంగా సరఫరా కావడం దారుణమని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమార్జనపైనే దృష్టి కేంద్రీకరించిన స్థానిక ఎమ్మెల్యే బియ్యం మధుసూధనరెడ్డికి ఇవేమి పట్టవని ఆరోపించారు. అహకారంతో విర్రవీగుతున్న బియ్యం రెడ్డిని నూకలు చేస్తామని చంద్రబాబు హెచ్చరించారు.

### మీ ఆస్తులు కూడా మీకు మిగలవు

ప్రజాశ్రేయస్సు కోసం తాను ఎంతో కష్టపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను, నవ్యాంధ్రను కంప్యూటరైజేషన్ లో ఎంతో ముందుకు తీసుకువెళ్తే దానిని దుర్వినియోగం చేసి ప్రజల ఆస్తులు కూడా కొట్టేయడానికి వైసీపీ బృందం దిగజారిందని చంద్రబాబు విమర్శించారు. పలు సేవలు పొందడం కోసం లబ్ధిదారులు డిజిటల్ సంతకాలు చేస్తారని... అయితే వాటిని దుర్వినియోగం చేసి ప్రజల ఆస్తులను కూడా లాగేసుకుని ప్రయత్నాలు జరుగుతున్నాయని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో డిజిటల్ సంతకాల దురుపయోగంతో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల డిజిటల్ సంతకాలు వాడి 175 ఫైళ్లను కిందస్థాయి వారు ఆమోదించి డబ్బులు కొల్లగొట్టిన వైనాన్ని చంద్రబాబు వివరించారు.

### చెల్లికి సమాన హక్కు ఇవ్వని జగన్ రెడ్డి

టీడీపీ మహిళలకు ఆస్తిలో సమాన హక్కును కల్పిస్తూ దశబ్దాల క్రితమే చట్టం చేస్తే దానిపట్ల ఎటువంటి గౌరవం లేని జగన్ రెడ్డి సొంత చెల్లెలు షర్మిలకు ఆ హక్కును ఇవ్వకుండా అన్యాయంగా వాడుకుని వదిలేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. అటువంటి ముఖ్యమంత్రి మహిళలకు తానుఎంతో చేస్తున్నానని నిరంతరం అబద్ధాలు చెబుతున్నాడని... దీనిని ఆడపడుచులు ఎవరూ నమ్మరని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఆడపడుచులు తనకు అండగా నిలబడనప్పటికీ... తాను మాత్రం నిరంతరం వారి శ్రేయస్సు కోసం కృషి చేశానని అదే చిత్తశుద్ధితో 'మహాశక్తి' అనే పథకాన్ని ప్రకటించానని తెలుపుతూ... అందులోని అంశాలను చంద్రబాబు వివరించారు. పిల్లల చదువుల కోసం ప్రతి బిడ్డకు రూ.15000 చొప్పున సాయం, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలెండర్ల ఉచిత సరఫరా, 18-59 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలకు నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలతో మహిళలకు జరిగే ఉపయోగాలను ఆయన వివరించారు.

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దుశ్చర్యల వలన నవ్యాంధ్ర అభివృద్ధికి నోచుకోని ఉత్తర కొరియాగా మారితే ప్రకనున్న తెలంగాణ మాత్రం అభివృద్ధికి మారుపేరు అయినా దక్షణ కొరియాగా రూపొందిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కరెంట్ ఛార్జీలను పలుసార్లు పెంచి ప్రజలను ముఖ్యమంత్రి తీవ్ర ఇబ్బందులకు గురిచేశాడని... తాము అధికారంలోకి వచ్చాక వాటిని తగ్గిస్తామని చంద్రబాబు మరోసారి హామీ ఇచ్చారు.

# 18 ఏళ్ల వయసున్న వారిని అసెంబ్లీకి పోటీ చేయనివ్వండి

### పార్లమెంట్ స్థాయీ సంఘం సిఫారసు

దేశ రాజకీయాల రూపురేఖలను సమగ్రంగా మార్చగలిగే దిశలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతమున్న వయో పరిమితిని ఏడేళ్లు తగ్గించ వలసిందిగా పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ ఒక కీలక సిఫారసు చేసింది. భారతీయ జనతా పార్టీ అగ్రనాయకుడు సుశీల్ కుమార్ మోడీ అధ్యక్షుడిగా ఉన్న స్టాండింగ్ కమిటీ అసెంబ్లీ ఎన్నికల పోటీకి వయసు అర్హతను 18 ఏళ్లకు తగ్గించాలని బలంగా వాదించింది. కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, శాసన, న్యాయ విభాగాలకు చెందిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈమేరకు తమ నివేదికను రాజ్యసభకు సమర్పించింది.



"వయో పరిమితిని తగ్గించడం వలన ప్రజాస్వామ్యంలో యువకులకు సరైన భాగస్వామ్యం కల్పించినట్లు అవుతుంది. యువతలో పెరుగుతున్న రాజకీయ చైతన్యం, శాసన ప్రక్రియలో వారి భాగస్వామ్యం ప్రయోజనాల గురించి ప్రపంచ వ్యాప్తంగా బలమైన ఆధారాలు వెల్లడయ్యాయని" కమిటీ తమనివేదికలో స్పష్టం చేసింది.

అనుభవజ్ఞులైన వ్యక్తులు మాత్రమే ప్రజా జీవితంలో సమర్థవంతంగా పని చేయగలరని భావిస్తూ.. పిన్న వయస్కులను రాజకీయ పార్టీలు ఎన్నికలకు దూరంగా ఉంచుతూ వచ్చాయని నేటి తరుణంలో ఈ వాదనలో పసలేదని పార్లమెంట్ సంఘం అభిప్రాయపడింది. "అధిక వయసుతోనే సరైన రాజకీయ పటిమ వస్తుందన్న వాదన 2వేల ఏళ్ల క్రితం ప్లాటో కాలం నాటిది, ఇది 21వ శతాబ్దంలో సరికాదు. భారీగా విస్తరించిన విద్య, ప్రపంచీకరణ, డిజిటలైజేషన్ నేపథ్యంలో ప్రజాజీవితంలో బాధ్యతలను నిర్వర్తించడానికి ప్రపంచ వ్యాప్తంగా యువకులు అర్హులని" కమిటీ నొక్కి వక్కాణించింది. పిన్న వయస్కులకు శాసన ప్రక్రియలో చోటు కల్పిస్తే వారితో వచ్చే విభిన్న దృక్పథాలతో బలమైన చట్టాలు వస్తాయని కమిటీ అభిప్రాయపడింది. భారతదేశంలో 27.90 సంవత్సరాల సగటు వయసు కలవారు అధికంగా ఉన్నప్పటికీ 2019లో పార్లమెంట్‌లో 47శాతం సభ్యుల వయసు 55సంవత్సాలు ఉండటంపై కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.

ప్రపంచవ్యాప్తంగా యువత ముందుండి నడిపిస్తున్న పలు ఉద్యమాల నేపథ్యంలో.. కీలక సామాజిక, రాజకీయ అంశాలపై వారి అవగాహన, పరిష్కారాలు చూపెట్ట గలిగిన సామర్థ్యంపై అనుమానాలు పెట్టుకోవడం మంచిది కాదని పార్లమెంటరీ కమిటీ అభిప్రాయపడింది.

అయితే కేంద్ర ఎన్నికల సంఘం వయో పరిమితిని తగ్గించడం పట్ల తమ వ్యతిరేకతను కమిటీకి తెలియజేసింది. ఈ అంశాన్ని గతంలో సంఘం పరిశీలించిందని.. ఆ వయసులో వారికి ప్రజాస్వామ్య బాధ్యతలను నెరవేర్చడానికి అవసరమైన అనుభవం, పరిణితి ఉండవని అభిప్రాయపడినట్లు తెలిపింది.

దేశవ్యాప్తంగా పార్లమెంట్, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితా ఉండాలన్న అంశంపై కేంద్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరించాలని తమ నివేదికలో పేర్కొంది.

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ బాధ్యత రాజ్యాంగ పరంగా కేంద్ర ఎన్నికల సంఘానికి ఉన్నా.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉందని.. సమాఖ్య స్ఫూర్తికి హాని కలిగించని రీతిలో సింగిల్ ఓటర్ లిస్ట్‌పై జాగ్రత్తతో వ్యవహ రించాలని సుశీల్ మోడీ నాయకత్వంలోని కమిటీ తమ నివేదికలో పేర్కొంది.

కేంద్ర ఎన్నికల సంఘం మొదటిసారిగా 1999లో దేశవ్యాప్తంగా ఒకే ఓటర్ల లిస్టను రూపొందించాలన్న ప్రతిపాదన చేసింది.

రైతులకు నీరిచ్చేందుకు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై మాది యుద్ధభేరి

# ప్రత్యర్థుల రక్తం పారించడానికి జగన్ శిబిరానిది రణభేరి

- బాలాజీ రిజర్వాయర్‌ను సందర్శించిన చంద్రబాబు
- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 25 ప్రాజెక్టుల నిలిపివేతపై ఆవేదన
- జగన్ తరువాత నెంబర్ టూ దోపిడీదారు మంత్రి పెద్దిరెడ్డి
- అధికారంలోకి వచ్చాక దోచిందంతా కక్కిస్తా
- జగన్‌కు గండికోట తెలియదు... పులివెందులకు నీళ్లు ఎలా వస్తాయో కూడా తెలియదు
- వైసీపీ పాపాలు పండాయి
- రాష్ట్రాన్ని తిరిగి ట్రాక్‌లో పెట్టేదాక నిద్రపోనన్న చంద్రబాబు




కరువు ప్రాంతమైన రాయలసీమలో రైతన్నల కోసం సాగునీరు పారించడానికి ప్రాజెక్టుల విధ్వంసంపై తాము యుద్ధభేరి ప్రకటిస్తే... ప్రతిపక్షాలవారి నెత్తురు పారించడానికి జగన్ శిబిరం రణభేరి ప్రకటించిందని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. నిన్న తిరుపతి జిల్లాలోని బాలాజీ రిజర్వాయర్‌ను సందర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలు, దోపిడిలపై విస్తృతంగా వివరించారు.

నీళ్లకోసం రాయలసీమ వాసులు గతంలో ఎన్నో అందోళనలు చేశారని, స్వర్గీయ ఎన్టీఆర్ వచ్చాక సీమ దశ, దిశ తిరగరాశారని చంద్రబాబు అన్నారు. ప్రజల్లో వచ్చిన తిరుగుబాటు చూశాక, మీ పాపాలు పండాయని అర్థమైందని, మీరు ఎన్నిచేసినా ఈ ప్రాంతంలో ఇక మనుగడ సాగించలేరని..మీరు ఇంకా అతిగా చేస్తే... ప్రజలు మిమ్మల్ని అంతే తీవ్రంగా ప్రతిఘటిస్తారని అన్నారు.

దేనికైనా హద్దులుంటాయి. ఓపిక సహనం ఉంటాయి. ఏదైనా పరాకాష్టకు వెళ్లినప్పుడు ప్రజలు తిరగబడితే, వారిని ఆపడం ఎవరితరం కాదు. ప్రభుత్వం సాగించే విధ్వంసకాండలో సమిధలుగా కావద్దని పోలీసులకు చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కొందరు రాజకీయ నేతల దుష్టఆలోచనలకు పావులుగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయవద్దు... పోలీస్ వ్యవస్థకు చెడ్డపేరు తేవద్దు... పై అధికారులు లాలూచీ పడినా... మీరు నిర్భయంగా పని చేయండని ఆయన హితవు పలికారు.

ధృడసంకల్పంతో వ్యవహరిస్తాను కాబట్టే, 40 ఏళ్ల రాజకీయ జీవితంలో అనుకున్నది చేసుకుంటూ ముందుకెళ్తున్నా. ఎప్పుడూ వెనుతిరిగి చూడలేదు. నేను ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి, ఇక్కడే రాజకీయం చేశాను. నిన్న ఎక్కడా జరగనిరీతిలో నాపై దాడి జరిగింది. దీంతో వాళ్లలో నిరాశా నిస్పృహలు పతాక స్థాయికి చేరాయని స్పష్టమైందని చంద్రబాబు అన్నారు.

సీమలో ప్రాజెక్టుల నీటి దుస్థితిపై మాట్లాడుతూ పెన్నానది ఎండిపోయింది... కృష్ణానదికి నీళ్లు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి... గోదావరి నుంచి ప్రతి సంవత్సరం 2వేల నుంచి 4వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి పోతాయి.... గోదావరిపై నిర్మించే పోలవరం ప్రాజెక్ట్ ఎడమ ప్రధాన కాలువ నాగావళి, వంశధార నదుల వరకు వెళ్తుంది.... వంశధార నుంచి హీర, అక్కడి నుంచి నాగావళి, తోటపల్లి మీదుగా పోలవరాన్ని కలపొచ్చు. పట్టిసీమ పూర్తిచేసి 120 టీఎంసీల గోదావరి నీళ్లు వాడుకుంటున్నాం. పట్టిసీమ నీటిని కృష్ణాడెల్టాకు అందించి, అక్కడికి వెళ్లాల్సిన శ్రీశైలం నీటిని రాయలసీమకు తరలించామని చంద్రబాబు వివరించారు.

రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి తన మదిలో ఉన్న పలు ఆలోచనలను చంద్రబాబు వివరించారు. నాగార్జున సాగర్ ప్రధాన కుడికాలువకు గోదావరి నీళ్లు తరలించడం.. రెండోది సాగర్ ప్రధాన కుడికాలువకు వచ్చేనీటిని చింతలపూడి లిఫ్ట్ ద్వారా సద్వినియోగం చేయడం.... దీనివల్ల 280 టీంసీల నీటిని శ్రీశైలంలో పొదుపుచేసి, ఎస్.ఆర్.బీ.సీ, ముచ్చుమర్రి, హంద్రీనీవా ద్వారా తరలిస్తే రాయలసీమలోని నాలుగు జిల్లాలకు నీళ్లు అందుతాయి. మరో మార్గం ఏమిటంటే నాగార్జున సాగర్ పక్కనే బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే, అక్కడి నుంచి నల్లమల అడవిలో 32కిలోమీటర్ల సొరంగం తవ్వితే, గోదావరి నీటిని బనకచర్లకు తరలించవచ్చు. ఇలా చేసి గోదావరి నీళ్లు సీమకు తరలించడం నా జీవితాశయం. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ రాయలసీమకు నీటిని తరలించే గేట్ వే. బనకచర్ల నుంచి ఎస్.ఆర్.బీ.సీ. ఎస్.ఆర్-2, టీ.జే.పీ, బ్రహ్మసాగర్,సోమశిల, కందలేరు, అక్కడి నుంచి సత్యవేడు, కాళహస్తి, వెంకటగిరికి నీళ్లు తీసుకెళ్లవచ్చు అని చంద్రబాబు వివరించారు.

హంద్రీనీవా నుంచి జీడిపల్లి, పెన్నా అహోబిలం రిజర్వాయర్, మిడ్ పెన్నార్, చిత్రావతి గండికోట వరకు తీసుకెళ్లవచ్చు. మూడో మార్గం గొల్లపల్లి రిజర్వాయర్, పుంగనూరు బ్రాంచ్‌కెనాల్, కుప్పం బ్రాంచ్ కెనాల్, అడవిపల్లి, (పీలేరు) నీవా, వాయల్పాడు వరకు నీళ్లు వెళ్తాయి. ఈ పనులన్నీ పూర్తిచేయడానికి రాత్రింబవళ్లు పనిచేశారు. మదనపల్లి, అవుకులో రాత్రిళ్లు పడుకున్నానని చంద్రబాబు గుర్తు చేశారు.

ఈ ప్రభుత్వం వచ్చి ఐదేళ్లు అవుతోంది. అనాడు మేం గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిచేశాం. కాలువలు పూర్తిచేసి, పుంగనూరు బ్రాంచ్ కెనాల్, చెర్లోపల్లి పూర్తిచేశాం. శ్రీనివాసపురం వరకు నీళ్లు తీసుకెళ్లాం. 90శాతం అయిపోయిన పనులు, 10 శాతం చేయకుండా నాపై ఎదురుదాడి చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తురు జిల్లాకు చెందిన మంత్రి చేయాల్సిన పని చేయకుండా గాలేరు నగరి నుంచి హంద్రీనీవాకు కలుపుతానంటూ అవసరం లేకపోయినా కాలువలు తవ్వుతున్నాడు. దీనికోసం రూ.5039 కోట్లతో టెండర్లు పిలిచారు. ఈ డబ్బంతా ఎవరిది? రైతులునిన్న నాతో చెప్పారు. భూములివ్వకపోతే బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసి, భూములు లాక్కుంటున్నారట. కొన్నిచోట్ల పైపులు వేశారు. ఒక ఊరిలో అడ్డం తిరిగితే అక్కడ పనులు ఆపేశారు. దానికోసం రూ.600కోట్లు డ్రా చేసుకున్నారు. ఆ 600 కోట్లు పెట్టి ఉంటే, ఇంతకుముందు మా హయాంలో చేసిన పనులన్నీ అయిపోయేవని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి దోపిడీని జీవోలు, ఆధారాలతో సహా ప్రశ్నిస్తే మాపై దాడిచేస్తారా? మా రక్తం తాగుతారా? పులివెందులకు నీళ్లు ఎలావచ్చాయో, గండికోట ఎక్కడుందో కూడా ముఖ్యమంత్రికి తెలియదు. ఎప్పుడన్నా శ్రద్ధపెట్టి ఆలోచిస్తే కదా తెలియడానికి. గోదావరి వరదనీటిని మాత్రమే మనం రాయలసీమకు తరలిస్తున్నాం. దానిపై ఇతర రాష్ట్రాలు అభ్యంతరం చెప్పడానికి వీల్లేదని చంద్రబాబు కరాఖండిగా చెప్పారు.

ఉమ్మడి చిత్తూరుజిల్లాలో స్వర్ణముఖి, కాళంగి, అరణి, కుశస్థలి, పోలార్, చెయ్యేరు, పాపాఘ్ని, ఉప్పుటేరు నదులున్నాయి. జిల్లాలో మొత్తం భూమి 37.43లక్షల ఎకరాలు. సాగుభూమి 10.08లక్షల ఎకరాలు మాత్రమే. దానిలో నీటివసతి ఉన్నభూమి కేవలం 4.33లక్షల ఎకరాలే. జిల్లాలో సగటు వర్షపాతం 934 మిల్లీమీటర్లు అని వివరించారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గాలేరు - నగరి సుజల స్రవంతితో పాటు 11 ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల సత్వర నిర్మాణానికి తమ హయాంలో చేసిన కృషిని... అనంతరం జగన్ రెడ్డి జరిపిన విధ్వంసాన్ని చంద్రబాబు వివరించారు. నాలుగేళ్లలో ఈ దుర్మార్గులు ఒక్క ప్రాజెక్ట్ పూర్తిచేయకపోగా చిత్తూరు జిల్లాలోని చెరు వుల్ని ఆక్రమించారని... జిల్లాలో 4,300 చెరువులకు నీళ్లు అందిస్తే 47వేల ఎకరాలు సాగులోకి వస్తుందని,చెరువుల ద్వారాటీడీపీ హయాంలో 20వేల ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక నీళ్లు ఇవ్వడం మానేసి చెరువుల్ని కబ్జా చేసేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 1147 చెరువుల్ని ఆక్రమించి చెరువుల్ని పూడ్చేసి ఆ భూముల్ని అమ్మే స్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్‌రెడ్డి నాలుగేళ్లలో చేసిన ఘన కార్యం ప్రాజెక్టుల్ని రద్దు చేయడమని, జీవో నెం 365తో రాష్ట్రంలోని 198 ప్రాజెక్టుల్ని ప్రీక్లోజర్ చేసి(పనుల్ని రద్దుచేయడం) రాయలసీమలో 102, ఉమ్మడిచిత్తూరు జిల్లాలో 25 ప్రాజెక్టుల్ని నిలిపివేశారని... ఇది జగన్ రెడ్డి రివర్స్ పాలనకు సాక్ష్యమని చంద్రబాబు చెప్పారు.

### మంత్రి పెద్దిరెడ్డి కోసం కొత్త పనులు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాంట్రాక్టర్ అవతారమెత్తాడు. పీ.ఎల్.ఆర్ సంస్థను ఏర్పాటు చేసి, రాయలసీమలోని అన్నిప్రాజెక్టుల పనులు తానే చేస్తున్నాడు. రాయలసీమ కరువునివారణకింద రూ.12 వేలకోట్లతో కొత్తగా 10ప్రాజెక్టులు ప్రారంభించారు.దీనిలో రూ.3,556కోట్లతో గండికోట-చిత్రావతి, గండికోట-పైడిపాలెం ప్రాజెక్టులు తెరపైకి తెచ్చారు. గండికోటకు వచ్చేనీళ్లు పైడిపాలానికి, అక్కడి నుంచి పులివెందులకు వెళ్తాయి. ఈ పెద్దమనిషి ఇప్పుడు చేస్తున్నది ఏమిటంటే గండికోటలో సొరంగం తవ్వడం. ఆపనులకోసం రూ. 3,556 కోట్లు ఖర్చుపెడుతున్నారు. దానికి సంబంధించి ఇప్పటికే రూ.600కోట్లు డ్రా చేసుకున్నారని చంద్రబాబు వివరించారు.

అలానే జీ.ఎన్.ఎస్.ఎస్ నుంచి హెచ్.ఎన్.ఎస్.ఎస్ (పులివెందుల చక్రాయపేట నుంచి కదిరిమీదుగా నీటితరలింపు) పేరుతో మంత్రిపెద్దిరెడ్డి సంస్థకే రూ.5,036కోట్లతో పనులంటున్నారు. మంత్రికి వేల కోట్లుదోచిపెట్టే బదులు 10శాతం పెండింగ్ ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయవచ్చు. 10 శాతం, 20 శాతం పనులు పూర్తిచేస్తే రాయలసీమకు నీళ్లువస్తాయి అంటుంటే, అవి వదిలేసి, వేలకోట్లు మంత్రికి దోచిపెట్టేస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

నాలుగేళ్లలో పెద్దిరెడ్డి దోపిడీ రూ.40 వేలకోట్లు... అధికారంలోకి రాగానే దోచిన సొమ్ము మొత్తం కక్కిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### జగన్ 'కిమ్' రెడ్డి

ముఖ్యమంత్రి ఉత్తర కొరియా నియంత 'కిమ్' లా తయారయ్యాడు. బాబాయ్‌ని గొడ్డలి పోటుతో చంపేసి, సాక్ష్యాలు రూపుమాపడానికి సహకరించిన సీఐ శంకరయ్యకు మరలా డీఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. కేసు విచారిస్తున్న సీబీఐ అధికారుల్ని బెదిరిస్తాడు. రాష్ట్రం, ప్రజలకోసం ఒక దుర్మార్గుడితో పోరాడుతున్నాను. భయం, భీతివదిలి రాష్ట్రాన్ని మరలా ట్రాక్‌లో పెట్టేవరకు నిద్రపోనని చంద్రబాబు స్పష్టం చేశారు.

### అమర్ రాజా బస్సుపై దుర్మార్గపు దాడి

అమర్ రాజా సంస్థ బస్‌పై వైసీపీ మూకల దుర్మార్గపు దాడిని చంద్రబాబు ఖండించారు. బస్సులో ఉన్న మహిళలు వద్ద న్నా.. వదిలేయండి అన్నా అంటున్నా వినకుండా మదంతో రెచ్చిపోతారా? బస్సుపై దాడి ఘటన వీడియో పరిశీలించి చంద్రబాబు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ చేసే ఇలాంటి పనులతోనే ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఇప్ప టికే అమర్ రాజా తెలంగాణకు తరలిపోయింది. ఈ విధంగా దాడులకు తెగబడితే, పరిశ్రమలు పెట్టేందుకు ఇంకెవరైనా వస్తారా? ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి తర్వాత అత్యధిక దోపిడీకి పాల్పడింది మంత్రి పెద్దిరెడ్డే. మంత్రి దోపిడీని ప్రశ్నిస్తే బంద్ కు పిలుపిస్తారా? బంద్ పేరుతో ఇష్టమొచ్చినట్ల ప్రవర్తిస్తారా? వాస్తవంగా నిన్ననాకు పుంగనూరు ప్రోగ్రామ్ లేదు. నాయిని లిఫ్ట్ పరిశీలించి, అంగళ్లు సెంటర్‌కి వచ్చాక, నేను ఆదారిలో రాకూడదని అటకాయించి, దాడికి తెగబడ్డారు. పోలీసులు వాళ్లను అడ్డుకోకుండా, టీడీపీ వారిపై లాఠీఛార్జ్ చేశారు. నేను ఏ రూట్ మార్చుకొని వెళ్లానో చెప్పండి. కదిరి నుంచి అంగళ్లకు, అక్కడినుంచి మదనపల్లెకు, తరువాత పుంగనూరుకు, పూతలపట్టుకు వెళ్తున్నా. ఖాకీ డ్రస్ వేసుకొని సిగ్గులేకుండా పోలీసులు వాళ్లని సమర్థిస్తారా? పై అధికారులు లాలూచీ పడి, కిందిస్థాయి సిబ్బందితో తప్పుడు పనులు చేయిస్తున్నారు. పోలీసులు వర్సెస్ టీడీపీ అన్నట్లు ప్రణాళికప్రకారం దాడిచేస్తున్నారు. నాకంటే ఎక్కువగా ఎవరూ పోలీసుల్ని గౌరవించలేదు. చేసింది తప్పని ఒప్పుకోకుండా సమర్థిస్తూ, బంద్ లపేరుతో ఇలాంటి వెధవపనులు చేయిస్తారా? స్వచ్ఛందంగా జిల్లా బంద్ జరుగుతోందా? స్వచ్ఛందమైతే దాడి ఎందుకు చేస్తున్నారు? సాక్షిపేపర్, టీవీ ఉంచుకొని తప్పుడు ప్రచారం చేస్తారా? అంటూ చంద్రబాబు నిలదీశారు.







# జగన్ వస్తానంటుంటే విశాఖ ప్రజలు వణికిపోతున్నారు

## ఆయన వైజాగ్ వెళితే అక్కడ మన మెజారిటీ మూడు రెట్లు పెరుగుతుంది: చంద్రబాబు



నెల్లూరు: జగన్ వైజాగ్ వస్తాను అంటే విశాఖ ప్రజలు వణికిపోతున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. జగన్ లాంటి ఐరన్ లెగ్ వద్దు అని విశాఖ ప్రజలు అనుకుంటున్నారన్నారు. జగన్ రుషికొండకు కాదు... ఇడుపుల పాయకు పోతే దరిద్రం పోతుందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి నెల్లూరు వచ్చిన ఆయన నెల్లూరు రూరల్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ జగన్ విశాఖ వెళితే అక్కడి వాతావరణం కలుషితం అవుతుందన్నారు. జగన్ విశాఖ వెళితే ఉత్తరాంధ్రలో టీడీపీ మెజారిటీ రెండు మూడింతలు పెరుగుతుంది. వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నాను. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన మనపై తప్పుడు కేసులు పెడుతున్నారు. దాడులు చేస్తున్నారు. అయితే ప్రజాస్వామ్యంలో ఈ తరహా రాజకీయాలకు ప్రజల మద్దతు ఉండదు. అందుకే అంగళ్లు, పుంగనూరులో ప్రజా తిరుగుబాటు మొదలైంది. తమ నేరాల్లో పోలీసులను కూడా వైసీపీ నేతలు భాగస్వాములను చేస్తున్నారు. తమ నేరాల్లో పోలీసులను, వ్యక్తులను భాగం చేయడం ద్వారా వారిని తమ అధీనంలో పెట్టుకుని పనిచేస్తారు. దీని వల్ల వారి జీవితం నాశనం అవుతుంది. పోలీసు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించ వద్దు. అవసరం అయితే ఉన్నతాధికారుల ఆదేశాలతో విభేదించండి. నెల్లూరు రూరల్ టీడీపీకి బలమైన నియోజకవర్గం. వచ్చే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గంలో టీడీపీ గెలవాలి. వైసీపీ చేసే అరాచకాలకు కాలం చెల్లింది. వచ్చే ఎన్నికల్లో పులివెందుల కూడా గెలవబోతున్నాం. అంటే 175 గెలిచే అవకాశం ఉంది. సైకో పోవాలి అని మనం పోస్టర్ వేస్తే....సైకో అనే పదం కనపడకుండా అధికారులు స్టిక్కర్ వేశారు. జగన్ నిర్ణయాలు సైకో తరహా నిర్ణయాలని దుయ్యబట్టారు. టీడీపీ నేతలు మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పీ.నారాయణ, ఎమ్మెల్యేలు ఆనం రాంనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకుడు బీదా రవిచంద్రతో పాటు జిల్లా ముఖ్యనేతలు చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు.

















# వినుకొండ నియోజకవర్గంలో
# హోరెత్తిన యువగళం

అడుగడుగునా యువనేతకు జనం నీరాజనాలు ● దారిపొడవునా లోకేష్ ఎదుట వెల్లువెత్తిన వినతులు



వినుకొండ:రాష్ట్రంలో అరాచకపాలనను అంత మొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో హెూరెత్తిస్తోంది. 175వ రోజు యువనేత పాదయాత్ర వనికొండ క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. దారిపొడవు నా మహిళలు హారతులతో నీరాజనాలు పడుతూ యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు. నియో జకవర్గ ప్రజలు పెద్దఎత్తున యువనేతకు సంఘీ భావం తెలియజేస్తూ... నాలుగేళ్ల రాక్షస పాలనలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించుకు న్నారు. మరో 9నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభు త్వం అందరి సమస్యలకు పరిష్కారం చూపుతుం దని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. ఈపూరు వైకాపా నాయకులు ఇష్టారాజ్యంగా తవ్వేసిన కొం డబోదు వద్ద యువనేత సెల్ఫీ దిగుతూ వైకాపా దొంగలకు జనం బోడిగుండు కొట్టించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బొమ్మరాజుపల్లిలో సుగాలీ సామాజికవర్గీయులతో భేటీ అయిన లోకేష్...వారి సాధకబాధకాలు తెలు సుకున్నారు. వనికుంట నుంచి ప్రారంభమైన



యువనేత పాదయాత్ర ఈపూరు, కూచినపల్లి, బొమ్మరాజుపల్లి మీదుగా జయంతిరామపురం విడి ది కేంద్రానికి చేరుకుంది. యువనేత లోకేష్ 175వరోజు 19.2 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటి వరకు యువగళం పాదయాత్ర 2332.7 కి.మీ. మేర పూర్తయింది. ఇదిలావుండగా యువ నేత లోకేష్ పాదయాత్ర ఆదివారం శ్రీచక్ర సిమెం ట్ ఫ్యాక్టరీ వద్ద మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం లోకి ప్రవేశించనుంది.

### వైకాపా దొంగలకు గుండుకొట్టించే రోజు దగ్గర్లోనే!

ఈపూరు పుచ్చకాయల బోడు వద్ద సెల్ఫీ దిగిన లోకేష్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం లో వైసిపి దొంగలదెబ్బకు కొండలు, గుట్టలు, వాగులు, వంకలు మాయమవుతు న్నాయి. ఇది వినుకొండ నియోజవర్గం ఈపూరు పుచ్చకాయల బోడులోని సర్వే నెం.174/2లో ఉన్న కొండ ప్రాంతం. 3.16ఎకరాల విస్తీర్ణంలోని కొండబోడు ను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నేతృత్వంలో ఆయన అనుచరులు ఇష్టారాజ్యంగా తవ్వేసి కోట్లాదిరూపాయల గ్రావెల్ దోచేశారు. అధికారం కోల్పోయేనాటికి ఆంధ్రప్రదేశ్‌లో కొండలనేవి కన్పించకూడదని సైకో బ్యాచ్ ఒట్టు పెట్టుకున్నట్లు గా కన్పిస్తోంది. ప్రకృతిసంపదను యథేచ్ఛగా దోచేస్తున్న జగన్ అండ్ కోకు రాష్ట్రప్రజలు బోడిగుండు కొట్టించే రోజులు దగ్గర్లోనే ఉన్నా యని యువనేత ఘాటుగా వ్యాఖ్యానించారు.

## యువనేత ఎదుట పలువురు తమ సమస్యలు విన్నవించుకున్నారు

### స్టిక్కర్ వేసుకోలేదని అమ్మఒడి తీసేశారు

-కాసరగడ్డ మల్లయ్య, తుమ్మలకుంట.

నా కొడుకు 4వతరగతి చదువుతున్నాడు. వాలంటీర్ వచ్చి ఇంటి గోడపై జగనన్న స్టిక్కర్ వేసుకొని, సెల్ఫీ దిగాలని అడిగితే నేను ఒప్పుకోలేదు. దీంతో అమ్మఒడి తొలగించారు. మా అమ్మకు గతంలో వచ్చే వికలాంగుల పెన్షన్‌ను 2020లో తొలగించారు. గతంలో మా ఇంటి కరెంటు బిల్లు రూ.150 వచ్చేది, ఇప్పుడు రూ.500 వస్తోంది. దేని గురించి అయినా గట్టిగా అడిగితే రకరకాలుగా వేధిస్తున్నారు. ఇలాంటి అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు.

### ఎరువుల ధరలు భారంగా మారాయి

-శివకృష్ణ, తుమ్మలకుంట

మూడు ఎకరాల్లో మిర్చి, పొగాకు పంటలు సాగుచేస్తే, లక్షరూపాయల నష్టం వచ్చింది. పెరిగిన ఎరువుల ధరలు భారంగా మారాయి. 2014కు ముందున్న ధరలకు ఇప్పటిధరలకు పొంతన లేదు. గతంలో డిఎపి కట్ట రూ.830 ఉంటే, ఇప్పుడు 1470 అయింది. 14:35రకం కాంప్లెక్స్ ఎరువు గతంలో 950 ఉంటే, ప్రస్తుతం 1780కి, గతంలో 800 ఉన్న 20:20 యూరియా ఇప్పుడు రూ.1300కి పెరిగింది. గతంలో 90శాతం సబ్సిడీపై డ్రిప్ అందించగా, ఇప్పుడు సబ్సిడీ తగ్గించేశారు. సన్నకారు రైతులకు బోర్లు వేయిస్తే మా ప్రాంతంలో చేదోడుగా ఉంటుంది.

### లేని పొలం ఉందంటూ అమ్మఒడి తొలగించారు

- కాటం వెంకటేశ్వర్లు, ముండ్రువారిపాలెం

నాకు 3ఎకరాల పొలం ఉంది. 3,4 తరగతులు చదివే ఇద్దరు బిడ్డలు ఉన్నారు. నా భార్య పేరిట ఎటువంటి పొలం లేకపోగా, 7ఎకరాలు ఉందని చూపించి అమ్మఒడి తొలగించారు. 1.20లక్షల విలువచేసే వరిగడ్డివామిని రాత్రివేళల్లో తగులబెట్టారు. అవసరం లేకపోయినా మా ఇంటిముందు ట్రాన్స్ ఫార్మర్ పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. మా అమ్మకు పెన్షన్ ఇచ్చేటప్పుడల్లా వేలిముద్రలు పడటం లేదని ఇబ్బంది పెడుతున్నారు. వరి, మొక్కజొన్న పంటలు వేస్తే నష్టం వచ్చింది, వ్యవసాయంలో నష్టం, పెరిగిన ఖర్చులతో బతుకుబండి లాగలేకపోతున్నాను.

### అప్పుచేసి విదేశాలకు వెళ్తున్నాం

-మాదం సాయి, వి.గణేష్, ఇర్లపాడు

మేము కష్టపడి ఇంజనీరింగ్ పూర్తిచేశాం. విదేశాల్లో ఎంఎస్ చదువుకోవాలని నిర్ణయించుకున్నాం. ఈ ప్రభుత్వంలో పెట్టిన రకరకాల కండీషన్ల కారణంగా విదేశీవిద్య పథకం మాకు లభించే అవకాశం లేదు. అప్పులు చేసి ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్తున్నాం. మా చదువు పూర్తయ్యే సరికి చంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయితే ఏపికి సాఫ్ట్ వేర్ కంపెనీలు వస్తాయి. అప్పుడు మాకు స్థానికంగానే ఉద్యోగం చేసుకునే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నాం.













# గిరిజనుల అభివృద్ధికి బాటవేసింది ఎన్టీఆర్!

- మూడేళ్లలో వరికపూడిశెల పూర్తిచేస్తాం
- వినుకొండ నియోజకవర్గంలో ఐటీడీఏ తెస్తాం
- తాండాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- గిరిజనులతో ముఖాముఖిలో యువనేత లోకేష్



వినుకొండ: గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసింది టీడీపీ.. స్వర్గీయ ఎన్టీఆర్ గిరిజనుల అభివృద్ధి కోసం ఐటీడీఏల ద్వారా బాటలు వేశారు.. చంద్రబాబు నాయుడు గిరిజన తాండాల రూపురేఖలు మార్చారని యువనేత లోకేష్ పేర్కొన్నారు. బొమ్మరాజుపల్లిలో సుగాలీ/ లంబాడీ/ బంజారా సామాజికవర్గం ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గిరిజనుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కరిస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. మొదటి మూడేళ్లలో వరికపుడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి పల్నాడులో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం.

## గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటుచేస్తాం

అధికారంలోకి వచ్చాక ఖాళీగా ఉన్న అన్ని టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసిన చరిత్ర టీడీపీది. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని జగన్ రద్దు చేసాడు. జాతీయ విద్యా విధానం పేరుతో స్కూల్స్ మూసేస్తున్నాడు, టీచర్ల సంఖ్య తగ్గిస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాంతంలో గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తాం. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకి గ్యారంటీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించారు. మహాశక్తి పథకం కింద ప్రతి నెలా మహిళలకు రూ.1500 ఇస్తాం. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఎంత మంది బిడ్డలు ఉంటే అంత మందికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు ఇస్తాం. ఆర్టీసీ బస్సు ల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం.

## గిరిజనుల ఉపాధికి ప్రత్యేక ప్రణాళిక అమలు

అరకు కాఫీ, తేనె తదితర అటవీ ఉత్పత్తులను ఎలా అయితే ప్రమోట్ చేసి గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించామో, అలానే మైదాన ప్రాంతాల్లో ఉండే గిరిజనులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తాం. వినుకొండ ప్రాంతానికి ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తాం. గిరిజనులను జగన్ మోసం చేశాడు. 500 కంటే ఎక్కువ జనాభా ఉన్న తాండా లను పంచాయతీలు గా గుర్తిస్తానని మాట తప్పాడు. 45 ఏళ్లు నిండిన ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని జగన్ మాట తప్పాడు.

## 16సంక్షేమ పథకాలను రద్దుచేశాడు!

జగన్ అధికారంలోకి వచ్చాక 16 గిరిజన సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. గత ప్రభుత్వాలు గిరిజనుల జీవనోపాధి కోసం ఇచ్చిన వ్యవసాయ భూముల్ని జగన్ ప్రభుత్వం వెనక్కి లాక్కుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రద్దు చేసిన అన్ని సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తాం. వినుకొండకి పరిశ్రమలు తీసుకొచ్చి గిరిజనులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తాం. బంజారా భవనాలు నిర్మిస్తాం. సేవా లాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం అధికారికంగా జరుపుతాం. తాండాల్లో నివసించే వారికి మెరుగైన వైద్య సహాయం అందించే విధంగా ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. అవసరమైన మేర మందులు, డాక్టర్లను ఏర్పాటు చేస్తాం.

## రీఎంబర్స్ మెంట్ పథకాన్ని భ్రష్టు పట్టించాడు!

స్కూల్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని జగన్ భ్రష్టు పట్టించాడు. విద్యా దీవెన, వసతి దీవెన చెత్త పథకాలు. ఈ కార్యక్రమాల వలన తల్లిదండ్రులు ఒత్తిడికి లోనవుతున్నారు. 2 లక్షల మందికి మార్క్ లిస్ట్, సర్టిఫికేట్లు రాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వన్ టైం సెటిల్మెంట్ చేసి సర్టిఫికేట్లు ఇప్పిస్తాం. పాత ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తాం. స్కిల్ డెవలప్మెంట్‌ని చంపేశాడు. టీడీపీ హయాంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేజీ నుండి పీజీ వరకూ పాఠ్యాంశాలు ప్రక్షాళన చేస్తాం. కాలేజ్ నుండి బయటకు వచ్చే సమయానికి జాబ్ రెడీ యూత్‌ని సిద్ధం చేస్తాం.

## తాండాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మిగిలిపోయిన తాండాలను పంచాయతీలు గుర్తించి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, త్రాగునీరు, మరుగు దొడ్లు, ఇళ్లు నిర్మిస్తాం. 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా గుర్తించింది టీడీపీ. మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే సుగాలి/ లంబాడీ/ బంజారా సామాజికవర్గం సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తాం. రూ.200 పెన్షన్ ని రూ.2000 వేలు చేసిన ఘనత చంద్రబాబు గారిది. రూ.750 పెంచడానికి జగన్ కి నాలుగేళ్ల మూడు నెలలు పట్టింది. మూడు వేలు పెన్షన్ అనిచెప్పిన జగన్ వృద్ధులను మోసం చేశాడు. చంద్రన్న బీమా పథకాన్ని కూడా జగన్ నిర్వీర్యం చేసాడు. సంక్షేమం, అభివృద్ధికి పుట్టినిల్లు టీడీపీ. చెయ్యాల్సింది ఇంకా చాలా ఉంది. టీడీపీని గెలిపించండి అభివృద్ధి, సంక్షేమం మరింత ఎక్కువగా చేసే బాధ్యత నాది.

## వినుకొండ ఇంఛార్జ్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ...

టీడీపీ హయాంలో గిరిజన తాండాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాం. లోకేష్ పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా ఉన్నప్పుడు గిరిజన తాండాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించారని అన్నారు.

## మా భూములు లాగేసుకుంటున్నారు

-యువనేత ఎదుట గిరిజనుల ఆవేదన

సాగు, తాగునీరు కోసం ఇబ్బంది పడుతున్నాం. మా ప్రాంతంలో 36 తాండాలు ఉన్నాయి కానీ మా పిల్లలు చదువుకోవడానికి స్కూల్ , హాస్టల్, టీచర్లు లేరు. ప్రైవేట్ స్కూల్స్ లో చదివించే స్తోమత మాకు లేదు. ఉపాధి అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నాం. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి బతకడం కష్టంగా మారింది. గిరిజనులు జీవనం కోసం భూములు ఇవ్వకపోగా మాకు జీవనాధారంగా ఉన్న భూములు జగన్ లాక్కుంటున్నాడు. సేవాలాల్ మహారాజ్ జయంతి ని అధికారికంగా జరపాలి. పరిశ్రమలు తీసుకొచ్చి చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. బంజారా భవనాల ఏర్పాటుకి సాయం అందించాలి. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు అనేక ఇబ్బందులు పడుతున్నాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తాండా లకు దగ్గర గా ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు కాక గిరిజన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నాం. స్కిల్ డెవలప్మెంట్ ను జగన్ ప్రభుత్వం పూర్తిగా ఆపేసింది. జగన్ పరిపాలనలో తాండా లకు తాగునీరు లేదు. నివాసం ఉండటానికి ఇళ్లు లేవు, మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నాం.











చైతన్యరథం

# మహిళా కూలీల కష్టాలు తెలుసుకున్న లోకేష్

వినుకొండ నియోజకవర్గం జయంతి రామపురంలో పొలంలో పనిచేస్తున్న మహిళా కూలీల వద్దకు వెళ్లిన యువనేత లోకేష్‌వారి సాధకబాధకాలు తెలుసుకున్నా రు. యువనేత ఎదుట కూలీలు తమ కష్టా లు చెబుతూ... రోజువారి కూలీ పనులు చేసుకుంటూనే కుటుంబాలను నెట్టు కొస్తు న్నాం. రోజంతా పనిచేస్తే రూ.200 కూలీ వస్తోంది. దాంతోనే బతుకుబండి లాగుతు న్నాం. నిత్యావసరాలు, గ్యాస్, కరెంటు విపరీతంగా పెరిగాయి, ఇంటిల్లపాది పని చేసినా రెండుపూటల కడుపునిండా భోజ నం చేసే పరిస్థితి లేదు. పూట గడవడం కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.

దీనిపై లోకేష్ స్పందిస్తూ మీవంటి వారి కష్టాలు చూశాకే చంద్రబాబునాయుడు మహాశక్తి పథకాన్ని ప్రకటించారన్నార. అధికారంలోకి వచ్చాక ప్రతి పేదకుటుం బానికి ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లు ఉచి తంగా ఇస్తాం. తల్లికి వందనం కార్యక్రమం లో ఇంటిలో చదువుకునే ప్రతిబిడ్డకు రూ.15వేలు అందిస్తాం.ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 60 సంవత్సరాల లోపు మహిళలకు నెలకు 1500 ఇస్తాం.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.కొద్దిరోజులు ఓపికపట్టండి...మీకోసం పనిచేసే చంద్రన్న ముఖ్యమంత్రిగా వస్తారు.





# తీవ్రంగా తాగునీటి సమస్య:

## వనికుంట గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం వనికుంట గ్రామస్తులు నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఫ్లోరిన్ సమస్య వల్ల అనారోగ్య సమస్యలతో బాధపడుతు న్నాం. నాలుగేళ్లుగా మా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. పండించిన పంటలకు గిట్టు బాటు ధరల్లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. అప్పులతో పిల్లల్ని చదివించుకోలేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

**ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం**

జగన్ అండ్ కోకు దోచుకోవడం, దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యలపై లేదు.ప్రజల దాహార్తి తీర్చేందుకు కేంద్రం నిధులిచ్చినా వాడుకోలేని దద్దమ్మ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డిది. జల్ జీవన్ మిషన్ అమలులో ఏపి 18వ స్థానంలో ఉండటమే ఇందుకు నిదర్శనం.

టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.పంచాయితీల నిధులను పక్కదారి పట్టించడంతో పంచాయితీల పరిస్థితి దుర్భరంగా మారింది.వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో అప్పుల్లో ఏపి రైతులు మొదటిస్థానంలో నిలవారు. టిడిపి అధికారంలోకి రాగానే గ్రామసీమలకు అదనపు నిధులు ఇచ్చి గత వైభవం కల్పిస్తాం.రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి, అన్నదాతలకు అండగా నిలుస్తాం.

# పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి లేక ఇబ్బందులు:

## కూచినపల్లి గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం కూచినపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం ఎగువనుండి ఎన్.ఎస్.పీ కాల్వ నుండి వెళుతోంది. గ్రామం నుంచి కాల్వ అవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి లేక ఇబ్బందులు పడుతున్నాము. కాల్వ దాటాలంటే 3 కి.మీ దూరంలో ఉన్న బ్రిడ్జి దాటుకుని వెళ్లాల్సి వస్తోంది. దీంతో ఒకసారి పొలంలోకి వెళ్లి రావాలంటే 6 కి.మీ అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది.మా పొలాలకు వెళ్లేందుకు ఎన్.ఎస్.పీ కాల్వపై బ్రిడ్జిని నిర్మించాలి. గ్రామంలో అర్హులైనవారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలి.ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా మంచినీటిని అందించాలి.

**బ్రిడ్జి నిర్మించి రైతుల కష్టాలు తొలగిస్తాం**

గ్రామీణ రైతులకు మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక కూచినపల్లిలో బ్రిడ్జి నిర్మించి రైతుల కష్టాలు తొలగిస్తాం.ఇల్లు లేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.వాటర్ గ్రిడ్ తో ఇంటింటికీ కుళాయి అందజేసి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం.



# వాటర్ ట్యాంక్ నిర్మించాలి:

## బొమ్మరాజుపల్లి గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం బొమ్మరాజుపల్లి గ్రామస్తులు నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు.మా గ్రామంలో మంచినీటి సమస్య ఉంది. ఫ్లోరిన్ ఉన్న నీళ్లు తాగుతుండటంతో అనారోగ్యాలబారిన పడుతున్నాం. వాటర్ ట్యాంక్ నిర్మించి మా గ్రామస్తులు మంచినీరు అందించాలి. గ్రామంలో కమ్యూనిటీహాలు కూడా నిర్మించాలి.

**స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం**

గ్రామీణ ప్రాంత ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వలేని చేతగాని ముఖ్యమంత్రి ఉండటం రాష్ట్రప్రజల దౌర్భాగ్యం. కేంద్రం నిధులిచ్చినా రాష్ట్రం వాటా చెల్లించలేక జల్ జీవన్ మిషన్ నిధులను మురగబెట్టారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.





# పెద్దిరెడ్డి బరితెగింపుకు కారణాలేంటి?

## జగన్‌రెడ్డిని తక్కువచేసి చూపడమే...

- పులివెందులలో చంద్రబాబు పర్యటన దిగ్విజయం
- జగన్ రెడ్డి వైఫల్యాన్ని ఎత్తిచూపడమే లక్ష్యం
- తన, తమ్ముడి నియోజకవర్గాల్లో చంద్రబాబుని అడ్డుకోవాలి
- జగన్ కంటే తానే బెటరని నిరూపించుకోవాలి
- అన్నదమ్ముల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరలించాలి



సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసకాండపై యుద్ధభేరి ప్రకటించి రాయలసీమలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు చేపట్టిన ప్రాజెక్టుల సందర్శన, రోడ్ షోలు, బహిరంగసభలు మొదటి మూడురోజులు భారీ ప్రజాస్పంద నతో దిగ్విజయంగా సాగాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత నియోజక వర్గం పులివెందులలో చంద్రబాబు పర్యట న ప్రభంజనం సృష్టించింది. దీంతో జగన్ రెడ్డి ప్రాభవం మసకబారింది. పులివెందుల పాలికేకపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర రాజకీయ చర్చ ప్రారంభమైంది.

నాలుగోరోజున చంద్రబాబు ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి, పుంగనూర్లలో పర్యటించాల్సి ఉంది. దీన్నొక రాజకీయ సదవకాశంగా మార్చుకోవాలని ఆ జిల్లాకు చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యూహరచన చేశాడు. జగన్‌రెడ్డి విఫల మైతే చంద్రబాబు పర్యటనను అడ్డుకొని తాను సఫలమయ్యానని నిరూపించుకోవ డం పెద్దిరెడ్డి రాజకీ య వ్యూహం.

ఐదుసార్లు శాసనసభ సభ్యునిగా, పలుసంవత్సరాలు రాష్ట్రమంత్రిగా పనిచేసి వేలాది కోట్ల ఆస్తి వెనకేసుకున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తీరని కోరిక ఒకటి మిగి లిపోయింది. అదే... ముఖ్యమంత్రి పదవి చేపట్టడం. పలు సీబీఐ, ఈడీ కేసుల్లో ముద్దాయిగా ఉండటమే కాక... బాబాయ్ వివేకానందరెడ్డి హత్యకేసులో పీకలదాకా కూరుకుపోయిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కంటే వైసీపీకి తన నాయకత్వమే ఉత్తమ మని పార్టీ నేతలు, శ్రేణులకు సందేశం ఇవ్వాలని పెద్దిరెడ్డి ఆరాటం.

ఈ విధంగా... ఎప్పటికైనా చంద్రబా బుకు తానే సరైన ప్రత్యర్థినని, జగన్ రెడ్డికి తానే సరైన ప్రత్యామ్నాయమని నిరూపించు కునే ప్రయత్నంలో భాగంగానే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం నాడు చంద్ర బాబు పర్యటన సందర్భంగా అంగళ్లు, పుం గనూర్లలో భీభత్సం సృష్టించాడని తెలుగు దేశం పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనం ద్‌బాబు నిన్న ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

రాజకీయవ్యూహంతో పాటు తన, సోదర ఎమ్మెల్యే ద్వారకానాథ రెడ్డి అక్రమా ర్జనల నుంచి ప్రజల దృష్టి మళ్లించడం కూడా పెద్దిరెడ్డి బరితెగింపుకు మరో కారణ మని ఆనంద్‌బాబు వివరించారు. రాయల సీమ పర్యటనలో భాగంగా చంద్రబాబు.. పెద్దిరెడ్డి అన్నదమ్ముల అక్రమ సంపాదన గురించి ప్రజలకు వివరంగా తెలియ చేయడంతో సోదరులిద్దరూ కలవర పడ్డా రని ఆనంద్ బాబు వ్యాఖ్యానించారు.

మొదటి మూడురోజులు చంద్రబాబు పర్యటన సాఫీగా జరిగితే అన్నదమ్ముల నియోజకవర్గాల్లోనే దాడులతో కూడిన భీభత్సాన్ని పెద్దిరెడ్డి సోదరులు సృష్టించడం వారి ఉద్దేశాలను వెల్లడించిందన్నారు.

### పోలీసుల వైఫల్యం....

చంద్రబాబు పుంగనూరు ఎలా వస్తారో చూస్తామంటూ పెద్దిరెడ్డి అనుచరులు గత కొన్ని రోజులుగా చేసిన సవాళ్ల తాలూకా వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడాన్ని ఆనంద్‌బాబు ఎత్తిచూపారు. అయినా పోలీసులు తగుచర్యలు చేపట్టలేదన్నారు.

జగన్‌రెడ్డి యాత్రలకు ముందుగా ప్రివెంటివ్ అరెస్టులు చేసే పోలీస్ యంత్రాంగం ఎన్.ఎస్.జీ రక్షణలో ఉన్న ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు చిత్తూరు జిల్లా పర్యటన సందర్భంగా అలా ఎందుకు చేయలేదని మాజీ మంత్రి ప్రశ్నించారు. వారి నిర్వాకంతో పోలీసులు పెద్దిరెడ్డికి తొత్తులుగా మారినట్టు స్పష్టమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దిరెడ్డి మూకల దాడుల్లో పలువురు తెదేపా నేతలు, కార్యకర్తల తలలకు గాయాలై రక్తపాతం జరిగినా దాడిచేసిన వారిపై కఠినచర్యలు తీసుకోకపోవడం వలన పోలీస్ ప్రతిష్ట మసకబారిందన్నారు.

### పెద్దిరెడ్డి అవినీతి...

చిత్తూరు జిల్లాలో బల్క్ మిల్క్ సెంట ర్లను మూయించివేసి సొంత డెయిరీ శివ శక్తి ద్వారా పాడి రైతుల్ని పెద్దిరెడ్డి దోచే స్తున్నారని, వలిగట్ల వాగు నుంచి రోజుకి 150 ట్రక్కుల ఇసుకను బెంగళూరుకు తరలిస్తున్నారని, కొడుకు మిథున్ రెడ్డి సిగ్మా కంపెనీకి మద్యం రవాణా కాంట్రాక్ట్ ఇప్పించి నిరంతర దోపిడీ చేస్తున్నారని.. ఈ విధంగా పలు అక్రమాలద్వారా పెద్ది రెడ్డి రూ.40వేల కోట్లు వెనకేసుకున్నాడని ఆనంద్ బాబు ఆరోపించారు.

### మంత్రి అరాచకాలు....

మద్యం ధరలపై ప్రశ్నించిన దళిత యువకుడు ఓంప్రతాప్ శవంగా మారడం, వెనుకబడిన తరగతులకు చెందిన రామచంద్రయాదవ్ ఇంటి ధ్వంసం, జడ్జి రామకృష్ణను వేధించి జైలుకు పంపడంతో పాటు ఆయన తమ్ముడి ఇంటిపైదాడి, పెద్ద ఉప్పరపల్లిలో తెదేపా అనుకూల రైతులకు చెందిన 1500 ఎకరాల్లో మామిడితోటల విధ్వంసాన్ని ఆనంద్ బాబు వివరించారు.

---

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని

# పాతరేసిన జగన్ రెడ్డి

**పల్నాడు జిల్లా బోదలవీడులో కోటయ్య కుటుంబంపై వైసీపీ గూండాల దాడి హేయం**

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం**



అమరావతి: ప్రశాంతమైన రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి వల్లకాడుగా మారుస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. నిన్న పుంగనూరులో టీడీపీ అధినేత చంద్రబాబుపై రాళ్ల దాడి చేశారు. ఇవాళ పల్నాడు జిల్లా బోదవీడులో టీడీపీ సానుభూతిపరుడు కోటయ్య తల పగలగొట్టారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం మంటగలిసిందనడానికి ఇంతకంటే ఉదాహరణలు ఏం కావాలని శనివారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. కోటయ్య కుటుంబంపై వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. పల్నాడును చంద్రబాబు గారు అభివృద్ధి చేస్తే జగన్ రెడ్డి మళ్లీ ఫ్యాక్షన్ రాజకీయాలను తీసుకొచ్చారు. స్థానిక వైసీపీ నేత కృష్ణమూర్తి కుటుంబం...కోటయ్యపై రెండు రోజుల వ్యవధిలో దాడి చేయడం ఇది రెండోసారి. ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని కక్షతో దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో కోటయ్య తలపగిలి తీవ్ర గాయాలయ్యాయి. అతనికి జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత? అకారణంగా వైసీపీ నేతలు దాడులకు దిగుతున్నా పోలీసులు కనీసం కేసు కూడా నమోదు చేయకపోవడం దేనికి సంకేతం? పోలీసులున్నది ప్రజలను రక్షించడానికా లేక వైసీపీ నేతల దుర్మార్గాలకు కాపు కాయడానికా? జగన్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడం. అరాచకాలను ఎదురొడ్డి పోరాడతాం. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

---

# సర్పంచ్‌ల ఉద్యమానికి అండగా ఉంటాం

**పార్లమెంటులో ప్రస్తావిస్తామని ఎంపీలు కనకమేడల, రఘురామకృష్ణరాజు హామీ**

**- దేశ రాజధానిలో జంతర్ మంతర్ వద్ద పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా**



న్యూఢిల్లీ: గ్రామ సర్పంచుల ఉద్యమానికి అం డగా ఉంటామని పార్లమెంటు సభ్యులు కనక మేడల రవీంద్రకుమార్,రఘురామకృష్ణరాజు హామీ ఇచ్చారు. సర్పంచుల సమస్యలు వారి వ్యక్తిగతమై నవి కావన్నారు. వారు ఆంధ్రప్రదేశ్ లోని మూడు న్నర కోట్ల మంది గ్రామీణ ప్రజల తరఫున పోరా డుతున్నారన్నారు. సర్పంచులకు, వారి ఉద్యమా నికి అండగా ఉంటామన్నారు. గ్రామ పంచాయ తీలకు కేంద్రం పంపించిన నిధులు పంచాయతీల ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచులు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర శనివారం ఉదయం 10 గంటల నుండి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్, లోక్‌సభ సభ్యుడు రఘురామ కృష్ణరాజు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల, గ్రామీణ ప్రజల, సర్పంచుల సమస్యల గురించి పార్లమెంటులో ప్రస్తావించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూంమినిస్టర్ అమిత్ షా దృష్టికి, అలాగే కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పంపిస్తున్న నిధులు పంచాయతీలకు చేరకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా గ్రామ సైంధవుడిలా అడ్డుపడి దిగమింగేస్తున్నారని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే జోక్యం చేసుకొని మా గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం పంపించిన నిధులు తిరిగి పంచాయతీల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12,918 గ్రామ సర్పంచుల తరఫున కేంద్ర ప్రభుత్వానికి చేస్తున్న డిమాండ్‌గా భావించాలన్నారు. సర్పంచుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే విధంగా మా నిధులను, అధికారాలను తిరిగి ఇప్పించాలన్నారు. వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని గ్రామ పంచాయతీల్లో దొంగలు పడ్డారని, ప్రధాని దీనిపై విచారణ జరిపి మా పంచాయతీ నిధులు మాకు ఇప్పించాలని కోరారు. అదేవిధంగా రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, ఏపీ ప్రభుత్వం గ్రామ వాలంటీర్లను, సచివాలయ కన్వీనర్లను నియమిం చిందన్నారు. అలాగే సర్పంచుల న్యాయబద్ధమైన 16 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# టీటీడీ చైర్మన్ పదవి మళ్లీ తన కులం వ్యక్తికే కట్టబెట్టిన జగన్ రెడ్డి

అమరావతి(చైతన్యరథం): టీటీడీ చైర్మన్ పదవి ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన కులానికే చెందిన భూమన కరుణాకర్ రెడ్డికి మరోసారి కట్ట బెట్టారు. ఇప్పటి వరకు ఈ పదవీలో ఉన్న వై.వీ. సుబ్బారెడ్డి జగన్‌కు బాబాయి కావడం గమనార్హం. ఆయన పదవి కాలం ముగియగానే గతంలో ఇదే పదవీ నిర్వహించి ఉన్నప్పటికి తన కులానికే చెందిన తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే కరుణాకర్‌రెడ్డిని ఎరికోరి మరి జగన్ రెడ్డి పట్టం కట్టారు. వాస్తవానికి సుబ్బారెడ్డి పదవీ కాలం ముగుస్తున్న సమయంలో కొద్ది రోజులుగా టీటీడీ చైర్మన్ పదవిని ఈసారి బీసీలకు ఇస్తారని ప్రచారం జోరుగా సాగింది. మాచర్లకు చెందిన బీసీ నేత జంగాకృష్ణ మూర్తి పేరుపై విస్తృత ప్రచారం జరిగింది. అయితే ఎక్కడైనా బావ గానీ, వంగతోట కాద మాత్రం కాదనే తీరుగా జగన్ రెడ్డి మరోసారి అస్మదీయుడికే టీటీడీ చైర్మన్ పదవి కట్టబెట్టి తన కులాభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పటికే టీటీడీ ఈవోగా ధర్మారెడ్డి కొనసాగుతున్నారు. టీటీడీలో కీలక పోస్టులు తన కులానికి చెందిన వారితోనే నింపేస్తున్నారు. చంద్రబాబు హయాంలో టీటీడీ చైర్మన్‌గా బీసీ నేత పుట్టాసుధాకర్ యాదవ్, బలిజ వర్గానికి చెందిన చదలవాడ కృష్ణమూర్తికి టీటీడీ చైర్మన్ గా అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.

# రాష్ట్రాన్ని పాలించేది మనుషులా? దెయ్యాలా?

ఆంధ్రప్రదేశ్‌ని మనుషులు పాలిస్తున్నట్లు లేదు. దెయ్యాలు పాలిస్తున్నట్లుంది పరిపాలన. అందుకు చిత్తూరు జిల్లా పుంగనూరులో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడానికి వైసీపీ నాయకులు, పోలీసులు వ్యవహరించిన తీరే ఉదాహరణ. ఆ దాడులు చూసిన వారు ఎవ్వరూ రాష్ట్రంలో మనుషుల పరిపాలన వుందను కోరు. నిర్లజ్జగా దెయ్యాల పాలన చేస్తున్నారు జగన్ రెడ్డి. ఆయన దత్త పుత్రులైన ఖాకీ బట్టల పెద్దమనుషులు కూడా ఆ దెయ్యపు పాలనకు నిర్లజ్జగా సహకరిస్తున్నారు. బ్రిటీషర్ల జమానా ఎడున్నర దశాబ్దాల క్రితమే అంతరించి పోయి భారతావనిలో ప్రజాస్వామ్య సముద్ధరణ జరిగిందన్నది వట్టి భ్రమేనని అంధ్రప్రదేశ్ పోలీసులు నిరూపించడానికి కంకణం కట్టుకొన్నట్లు కనపడుతుంది. అఫ్ఘనిస్తాన్‌లో అటవిక రాజ్యాన్ని ఏలుతున్న తాలిబన్లను తలపిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో పౌరహక్కులను కబళిస్తున్న జగన్ రెడ్డి పాలనకు ఎటువంటి తేడాలేదు. సొంత చిత్తూరు జిల్లాలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం చూస్తే జగన్ రెడ్డి శిభిరం ఎంత కలవర పడుతున్నదో అర్థం అవుతుంది. చిత్తూరు జిల్లా ఎమన్నా వైసీపీ నాయకుల, మంత్రుల జాగీరా? ఇది ప్రజా స్వామ్యమా? జగన్ మార్క్ రౌడీ రాజకీయమా? రాష్ట్రంలో అరాచక, ఆటవిక, విధ్వంస పాలన సాగిస్తున్న అధికారపార్టీ నాయకులకు పోలీసులు అండగా నిలుస్తున్నారు. పార్టీ అధినేతే పచ్చజెండా ఊపడంతో పగ్గాలు తెంచుకున్న అంబోతుల్లా అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులకు, విధ్వంసానికి తెగబడుతున్నారు. అధికారమదంతో తాము ఏమి చేసినా ఎదురులేదనే భావనతో మితిమీరి వ్యవహరిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుని అడ్డుకోవడం, ఆయనపై దాడులకు దిగడం ద్వారా వైసిపి ప్రభుత్వం తన వికృత దెయ్యం రూపాన్ని మరోసారి బయట పెట్టుకొన్నది. అధికార పార్టీ అరాచకానికి, దాష్టీకాలను చూస్తూ ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు పోలీసులు. రాష్ట్రంలో కొందరు పోలీసుల అరాచకం హద్దులు దాటింది. అధికార పార్టీ నాయకుల విధ్వంసం, అరాచకంపై కన్నెత్తి చూడని పోలీసులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న, విమర్శిస్తున్న ప్రతిపక్ష నాయకులు, సామాన్యులుపై లాఠీలతో విరుచుకు పడుతున్నారు, పోలీసులు అధికార పార్టీకి మాత్రమే రక్షకులుగా వ్యవహరిస్తున్నారు, జీతం తీసుకొనేది ప్రజలను రక్షించడానికే అయినా కొంతమంది పోలీసులకు వైసీపీ నాయకులను రక్షించడం అంటేనే మహా ఇష్టం. అధికార పార్టీ నాయకుల మనసెరిగి మసలు కోవడంలో తమ భాధ్యతను కొందరు నిష్టగా నిర్వర్తిస్తున్నారు. ఘర్షణలు నియంత్రించి చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే రాజకీయ ఘర్షణలకు కారణమవ్వడం గతంలో ఎన్నడూ లేదు. చంద్రబాబు జనంలోకి వెళ్ళి ప్రభుత్వ పాపాలను, చేతకాని తనాన్ని జనానికి వివరిస్తే తన కుర్చీ కిందకి నీళ్ళు వస్తాయని జగన్ రెడ్డి టారెత్తి పోతున్నారు.

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరుతో తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబు చేపట్టిన యాత్ర యుద్ధభూమిని తలపించింది. చంద్రబాబు యాత్రను అడ్డుకునేందుకు వైసీపీ శ్రేణులు అరాచకానికి దిగి దారుణంగా వ్యవహరించారు. చంద్రబాబు పర్యటన షెడ్యూలులో పుంగనూరు పట్టణం లేదు. అయినా వైసీపీ నేతలు రెచ్చగొట్టేలా వ్యవహరించారు. చంద్రబాబుపై దాడి చెయ్యడం, కాన్వాయ్‌లోని కార్లపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. తెలుగుదేశం బేనర్లు చించి వేసి కార్యకర్తలపై దాడి దిగారు. ప్రధాన రహదారిపై కంట్కెనర్ లారీ, వాహనాలు అడ్డుపెట్టి చంద్రబాబు పర్యటనను అడ్డుకోవాలని చూడటం పోలీసుల విపరీత దొరణి అర్థం పట్టింది.రహదారికి అడ్డు పెట్టిన లారీని పక్కకు తీయాలని ఆందోళన చేపట్టిన టీడీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడం, బాష్పవాయువు గోళాలు ప్రయోగించడం, గాల్లోకి కాల్పులు జరపడంతో అనేకమంది టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారు. దీంతో టీడీపీ శ్రేణులు కూడా కొంత సహనం కోల్పోయారు. పోలీసులపైకి తిరగబడాల్సి వచ్చింది. పోలీసులూ కూడా వైసీపి కార్య కర్తల్లా రాళ్లు విసిరారు. చంద్రబాబు కాన్వాయ్ కంటే ముందు వెళ్తున్న టీడీపీ కార్యకర్తలపై రాళ్లు, కర్రలు, చెప్పులతో దాడికి దిగి విధ్వంసం సృష్టించారు వైసీపీ కార్యకర్తలు. అందుకు టీడీపీ కార్యకర్తలు వారిపై తిరగబడ్డారు. ఎలక్ట్రానిక్ మీడియా కోసం ఏర్పాటు చేసిన వాహనంలోకి ఎక్కి చంద్రబాబు మాట్లాడుతున్న సమయంలోనూ వైసీపీ మూకలు రాళ్ల దాడిని ఆపలేదు. పోలీసులు వాళ్లను అడ్డుకునే ప్రయత్నమూ చేయలేదు. ఎన్ఎస్‌జీ కమెండోలు ఆయనకు రక్షణగా నిలిచారు. సుమారు అరగంట పాటు వైసీపీ నాయకులు ఈ దాడికి పాల్పడ్డారు. రాళ్ల దాడిలో పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గాయపడ్డారు. పోలీసుల సంపూర్ణ సహకారంతో వైసీపీ కార్యకర్తల దాడి విజయవంతం అయింది. జగన్ అధికారం చేపట్టాక ప్రతిపక్షాలపై దాడులు, వేధింపులు నిత్యకృత్యమయ్యాయి. శాంతియుత ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతూ, పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తున్నారు. అధికార పార్టీ కార్యక్రమాలకు అఘమేఘాలపై అనుమతులిస్తూ, ప్రతిపక్ష పార్టీ కార్యక్రమాలను, సభలను అడ్డుకోవడం దారుణం. భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామిక హక్కులకు తూట్లు పొడుస్తున్నారు.

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పర్యటన అడ్డుకోవడమే లక్ష్యంగా దాడులకు దిగడం అనాగరికం, అమానుషం. చంద్రబాబు తన సొంత జిల్లాలో పర్యటించే హక్కులేక పోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరికమా? పోలీసుల సమక్షంలో చంద్రబాబును అడ్డుకొంటుంటే, దాడులు దిగుతుంటే పోలీసులు వున్నది ఎవరికోసం? నిలువరించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా?ఎన్నాళ్ళు రాక్షస పాలనకు, నిర్బంధాలకు, విధ్వంసానికి పోలీసులు సహకరిస్తారు? హింసకు తావు లేకుండా వారి హక్కును వినియోగించుకునేలా తోడ్పాటు అందించడం పోలీసులు భాధ్యత కాదా? అధికార పార్టీ నాయకులు ఆడమన్నట్లు పోలీసు వ్యవస్థ ఆడటం వల్లనే రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలిలో దీపం అయ్యాయి. వైసీపీ కార్యకర్తలు చంద్రబాబుపై రాళ్ళ దాడి చేస్తుంటే ఆయన భద్రతా సిబ్బంది బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అడ్డుగా పెట్టి చంద్రబాబుకు రక్షణ కల్పించారు.

ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కు పెరుగుతున్న ఆదరణను చూసి జగన్‌రెడ్డి తట్టుకోలేక ఫ్రస్ట్రేషన్‌తో ఇలాంటి మరుగుజ్జు దాడులు చేయిస్తున్నారు. చంద్రబాబుపై రాళ్లదాడి చెయ్యడం జగన్ అరాచక పాలనకు అద్దం పడుతుంది. యూపీ, బీహార్‌ల కంటే ఏపీలోనే పరిస్థితులు దిగజారి పోతుండటం బాధాకరం. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసి, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు రాష్ట్రంలో పర్యటించే హక్కులేదా? దేశ రాజకీయాల్లో సీనియర్ నాయకుడిగా, ఎన్.ఎస్.జి భద్రత వున్న చంద్రబాబు పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించాల్సిన తీరు ఇదేనా?. ప్రజల నెత్తురు కళ్ల జూసే అరాచక పాలకులకు పోలీసులు నిర్లజ్జగా సహకరిస్తున్నారు. జర్మనీలో నాజీల దురాగతాలను కళ్ళకుకడుతున్నది జగన్ పాలన. ఇండియన్స్ పీనల్ కోడ్ (ఐపిసి)ని వైసీపీ పీనల్ కోడ్‌గా మార్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రభుత్వం విధానాల పై ప్రశ్నించే, నిరసన తెలిపే హక్కు ఉంటుంది. కానీ రాజ్యాంగం ప్రసాదించిన హక్కును కాల రాస్తున్నారు. అణచి వేతతోనే ప్రతిపక్షాన్ని అధిగమించ వచ్చు అన్నది ప్రభుత్వ భావనగా అర్థం అవుతుంది. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు. ఈ విధమైన నిర్బంధాలతో, నియంతృత్వంతో కక్ష సాధింపులతో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి వ్యవహరించలేదు. బ్రిటీష్ పాలకులకు వారసుడిగా జగన్ పాలన సాగుతున్నది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి ఏ గతి పట్టించారో ప్రజలు కూడా అర్థం చేసుకోవాలి.

ఇన్ లీగల్‌గా డబ్బు సంపాదించేందుకు పొలిటికల్ ఏరాష్ మెంట్ మొదలు పెట్టి ప్రతిపక్షాన్ని, ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచి వేస్తున్నారు. డిస్ట్రక్టీవ్ యాక్షన్‌తో అధికారాన్ని భవిష్యత్ లోనూ నిలుపుకునేందుకు ప్రతి పక్షం లేకుండా చేయాలని చూస్తున్నారు. రాష్ట్రంలో ఏనాడు ఇటువంటి పొలిటికల్ ఏరాష్ మెంట్ లేదు. గతంలో బీహార్‌లో ఉండేది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ బీహార్‌ను మించిపో యింది. డిస్ట్రక్టీవ్ యాక్షన్‌తో ప్రతిపక్షాన్ని అణచివే యడం, ప్రజలను మభ్యపెట్టడమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను తమ వశం చేసుకొని మొత్తం వాళ్ళతోనే రాజ్యం నడుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌ని గుండా రాజ్‌గా మార్చారు. ఈ దుశ్చర్యలు అన్నిటిని ప్రజలు గమనిస్తున్నారు.ఏది ఏమైనా రాష్ట్రాన్ని ఒక దెయ్యం పాలించినట్లు వుంది తప్ప మనుషులు పరిపాలించినట్లు లేదు, కావునా రాష్ట్రానికి పట్టిన దెయ్యాన్ని వదిలించడానికి ప్రజలు సిద్ధపడాలి.

## అంతకుమించి ప్రతిఘటిన ఉంటుందని హెచ్చరించారు



- ఏపీలో నానాటికీ క్షీణిస్తున్న శాంతి భద్రతలు
- ప్రధాని మోదీకి లేఖ రాసిన టీడీపీ ఎంపీ కేశినేని నాని
- మీరు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వినతి

విజయవాడ (చైతన్యరథం): ఏపీలో శాంతిభద్రతలు నానాటికీ క్షీణిస్తున్నాయని, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు భద్రత లోపిస్తోందని టీడీపీ ఎంపీ కేశినేని నాని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. మీరు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ఏపీలో పరిస్థితులు దారుణంగా తయారవుతాయని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు హింసాత్మక చర్యలకు పాల్పడటం వల్ల సాధారణ పౌరులు, పోలీసులు గాయపడుతున్నట్టు ఇటీవల ఘటనలు నిరూపిస్తున్నాయి. వైసీపీ విధ్వంస కాండ వల్ల ప్రజా ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్లు, చిత్తూరు జిల్లా పుంగనూరులో జరిగిన ఘటనలే అందుకు నిదర్శనం. చంద్రబాబు పర్యటనను దెబ్బతీసేందుకు వైసీపీ మంత్రులే గూండాలను పంపించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది తీవ్రంగా కలవరపరిచే అంశం. ఇరు పార్టీ శ్రేణుల మధ్య హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవడం సాధారణ పౌరులను భయభ్రాంతులకు గురిచేయడమే కాదు, ప్రజాస్వామ్యానికి, ప్రజల హక్కులకు పెను ముప్పుగా భావించాలి. పోలీసులు ఉన్నది సమాజంలో శాంతిభద్రతలు కాపాడడానికే. కానీ, వినిపిస్తున్న వాదనలను బట్టి చూస్తే... నిన్నటి ఘటనల్లో పోలీసులు తగిన విధంగా స్పందించలేదని అర్థమవుతోంది. ఆఖరికి పోలీసులపైనే దాడులు జరిగే పరిస్థితి వచ్చింది. దాంతో పరిస్థితులు మరింత ఉద్రిక్తం గా మారాయి. ఈ ఘటనల్లో లోతైన దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతల పరంగా కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా... దేశ ప్రధాని అయిన మిమ్మల్ని అభ్యర్థి స్తున్నాను... వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోండి... ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలను పునరుద్ధరించండి. చంద్రబాబు, ఇతర నేతల భద్రతను కట్టుదిట్టం చేయడం అత్యంత ముఖ్యం. ఎలాంటి తీవ్ర పరిణామాలు జరగకుండా ఉండాలంటే ఈ మేరకు చర్యలు తప్పనిసరి. అంగళ్లు, పుంగనూరు ఘటనలపై విచారణ జరిపేలా కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని మిమ్మల్ని కోరుతున్నాను" అంటూ కేశినేని నాని తన లేఖలో కోరారు.

## వైసీపీ పాలనలో ప్రజలు మూడు పూటలా తిండి దొరికే పరిస్థితి లేదు

- నెల్లూరు మహాశక్తి చైతన్యరథయాత్రను ప్రారంభించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): మహిళాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కొమ్మరపూడిలో పర్యటించిన వారు మహాశక్తి చైతన్యరథయాత్రను ప్రారంభించారు. టీడీపీ అధికారంలోకి రావల్సిన చారిత్రక అవసరం ఉందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అన్ని సమస్యలకు పరిష్కారమని చెప్పారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో ఎంత సంపాదించినా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు మూడు పూటలా తిండికి కూడా సరిపోని దౌర్భాగ్యపు పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. మహాశక్తి పథకాల్లో భాగంగా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.1500 సాయం, తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15 వేలు అందజేత, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచిత పంపిణీ, రూరల్ ప్రాంతాల్లో స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతోందన్నారు. నిరుద్యోగ యువతకు రూ.3 వేల ఆర్థిక సాయం, అన్నదాతకు ఏటా రూ.20000 ఆర్థిక సాయం, ఇంటింటికి త్రాగునీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ కార్యక్రమాలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో గాడి తప్పిన పోలీసు వ్యవస్థ

**- తక్షణం జోక్యం చేసుకోవాలని గవర్నర్‌ను కోరిన టీడీపీ నేతలు**

**- చంద్రబాబుపై దాడులకు కుట్ర పన్నిన జగన్‌రెడ్డి, పెద్దిరెడ్డిలపై చర్యలు తీసుకోవాలి**



గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల, బోండా, ఎమ్మెల్యేలు నిమ్మల, గద్దె, ఎమ్మెల్సీ అశోక్‌బాబు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ గాడి తప్పిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో శుక్రవారం జరిగిన సంఘటనలపై పోలీసులు అన్నీ అబద్ధాలు చెబుతున్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, పార్టీ కార్య కర్తలపై జరిగిన దాడిలో వైసీపీ పాత్ర గురించి ఎందుకు చెప్పడం లేద న్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు పర్యటనను అడ్డుకునే కుట్రతో వైసీపీ శ్రేణులు దాడులకు దిగితే వారిని నిలువరించటంలో పోలీసులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. పైపెచ్చు దాడులకు గురై తీవ్రంగా గాయపడిన టీడీపీ వారిపైనే అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారన్నారు. రాష్ట్ర గవర్నర్ తక్షణం జోక్యం చేసుకుని రాష్ట్రంలో అదుపు తప్పిన శాంతి, భద్రతలను తిరిగి గాడిలో పెట్టాలని వర్ల రామయ్య కోరారు. ఈ మేరకు శనివారం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ అశోక్‌బాబుతో కలిసి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వర్ల రామయ్య వినతి పత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో వర్ల మాట్లాడుతూ.. ప్రశాంతంగా సాగుతున్న చంద్రబాబు పర్యటన విఫలం చేయడానికి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుట్ర పన్నారన్నారు. కుట్ర పన్నిన జగన్మోహన్ రెడ్డి, పూర్తిగా సహకరించిన కాబోయే ముఖ్యమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మా పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 10 రోజులు సాగునీటి పారుదల ప్రాజెక్టులను సందర్శిస్తారని ముందుగానే డీజీపీ, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి భద్రతా ఏర్పాట్లు చేయాలని కోరాము. చంద్రబాబుకి జడ్‌ప్లస్ సెక్యూరిటీ ఉందని చెప్పాం. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి, 45 ఏళ్లు సుదీర్ఘ రాజకీయ చరిత కలిగిన వ్యక్తి. ఆయన పర్యటనకు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తుంటే పోలీస్ శాఖ ఏం చేస్తోంది. ఈ రోజు నంగనాచుల్లాగా చిత్తూరు ఎస్పీ, అనంతపూర్ డీఐజీ మాట్లాడుతున్నారు. పోలీసులపై దాడి చేయడానికే చంద్రబాబు పర్యటనకు వచ్చారని చెప్పడం హాస్యాస్పదం. పోలీసు అధికారిగా మీ విధ్యుక్త ధర్మం ఏంటి? చంద్రబాబు వస్తుంటే.. ఆ మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన బాధ్యత మీది కాదా? చుట్టపక్కల ఏమైనా ఉన్నాయా, చంద్రబాబుకి ప్రాణానికి హాని ఏమైనా ఉందా, అసాంఘిక శక్తులు ఏమైనా రోడ్డుమీదకు వస్తున్నాయా అని పరిశీలించి, అలాంటివారిని అదుపు చేయాల్సిన బాధ్యత పోలీసులది కాదా అని వర్ల ప్రశ్నించారు. ఈ దాడుల్లో వైసీపీ నేతల పాత్ర గురించి పోలీసులు ఎందుకు చెప్పడం లేదు? డీఐజీ అమ్మిరెడ్డి అన్నీ అబద్ధాలు చెబుతున్నారు. ఆయన ఖాకీ బట్టలు వేసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ వాది. పోలీసు అధికారిగా ఆయనను మేం భావించడం లేదు. చంద్రబాబు పర్యటన సాగునీటి ప్రాజెక్టులు సందర్శించడానికి కాదు., పోలీసులపై దాడి చేయడానికే అన్నట్లుగా దుర్మార్గంగా మాట్లాడుతున్నారు. అసలు వైకాపా నాయకులను ఎందుకు రోడ్డుపైకి రానిచ్చారు? అదే జగన్ రెడ్డి పర్యటనల్లో మేం రోడ్డుపైకి వస్తుంటే ఒప్పుకుంటారా? వారందరినీ ముందస్తుగా అరెస్ట్ ఎందుకు చేయలేదు. గతంలో నన్ను ఎన్ని సార్లు హౌస్ అరెస్ట్ చేయలేదు. యువ ఎస్పీ విశ్రాంత్ రెడ్డి విచిత్రంగా మాట్లాడుతున్నారు. ఏ పార్టీ అయినా సరే తప్పు చేస్తే తోలుతీస్తానని మాట్లాడాల్సిన వాళ్లు.. వైకాపా మాకు ముద్దు.. తెలుగుదేశం మాకు వద్దు అన్నట్లుగా మాట్లాడు తున్నారు. పాత్రికేయులు అడిగితే కూడా సీరియస్ అవుతున్నారు. వాళ్లిద్దరు గాడి తప్పారు. దాడుల సమయంలో అసలు వైసీపీ వాళ్లు అక్కడ లేరు, అక్కడకు రాలేదు, కనపడలేదు అని చెబుతున్నారు. అంటే ఈ సంఘర్షణ పోలీసులకు, టీడీపీ వాళ్లకు మధ్యనా? ఏమిటీ చోద్యం. వైసీపీ వాళ్లు నల్ల చొక్కాలు వేసుకుని, పార్టీ జెండాలు పట్టుకుని వచ్చారు, వైసీపీ వాళ్లు రాళ్లేశారు. 15, 20 మంది మా వాళ్లకు దెబ్బలు తగిలాయి. కొందరు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చేరారని వర్ల గుర్తు చేశారు. వైసీపీ వాళ్లతో దగ్గరుండి పోలీసులు రాళ్లు వేయించారు. అసలు వైసీపీ వాళ్లు అక్కడికి రావడం పోలీసుల అసమర్థత కాదా? ఇద్దరు సీనియర్ పోలీస్ అధికారులు మాట్లాడినదానికి జనం నవ్వుకుంటున్నారు. బంద్‌కు పిలుపునిస్తే నవ్వుకోరా? మీ పోలీసుల అసమర్థత బయటపడినందుకా ఈ బంద్ అని వర్ల ప్రశ్నించారు. వైసీపీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయనందుకా.. చంద్రబాబు టూర్ సక్రమంగా సాగటానికి తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకా.. చంద్రబాబుకు కావాల్సినంత రక్షణ ఇవ్వకుండా ఘోరంగా విఫలమైనందుకా... వైకాపా కార్యకర్తలు విజయవంతంగా రాళ్ల దాడి చేసినందుకా.. ఎందుకు ఈ బంద్ నిర్వహించారో పోలీసులు సమాధానం చెప్పాలని వర్ల డిమాండ్ చేశారు. వైసీపీ వాళ్లకు పోలీసులు దగ్గరుండి ఎందుకు సహకరిస్తున్నారు. పోలీసుల మీద ఎవరు దాడి చేశారు? వైకాపా నాయకులు చూపించిన వారిని 200, 300 మంది వరకు టీడీపీ వారిని పోలీసులు తీసుకెళ్లారు. ఎఫ్ఐఆర్‌లో అదర్స్ అని పెట్టి అందరినీ అరెస్ట్ చేస్తున్నారు. ప్రశాంతంగా సాగే చంద్రబాబు పర్యటన విఫలం చేయడానికి ముఖ్యమంత్రి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుట్ర పన్నారు. ఎప్పుడైతే పులివెందులలో చంద్రబాబుకు బ్రహ్మరథం పట్టారో అప్పటి నుంచి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారు. చంద్రబాబుకి రాళ్లు తగలకుండా ఎన్ఎస్‌జీ కమాండోలు ప్రొటెక్టింగ్ గార్డ్స్ అడ్డుపెట్టలేదా? పెద్దిరెడ్డి నంగనాచిలా మాట్లాడుతు న్నారు. చంద్రబాబు ఎప్పుడన్నా ఎదుటి మనుషులపై దాడి చేయమని చెప్పారా? ఆ చరిత్ర మీకే సొంతం. చంద్రబాబు ఆయుధాలతో వచ్చారని చెప్పడం సిగ్గుచేటు. కుట్ర పన్నిన జగన్మోహన్ రెడ్డిని ఏ-1గా చేర్చి, పూర్తిగా సహకరించిన కాబోయే ముఖ్యమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. గవర్నర్‌ని కలిసి అంతా వివరించాం. తప్పకుండా నివేదిక తెప్పించుకుంటామని చెప్పారు. చంద్రబాబు నందిగామ పర్యటనలో ఆయన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మధుపై రాళ్ల దాడి జరిగితే.. ఏ ఒక్కరినైనా అరెస్ట్ చేశారా? ఆయన పోలీస్ ఆఫీసర్ కాదా? ఈ వివక్ష ఏమిటి? చంద్రబాబు యర్రగొండపాలెం పర్యటనలో ఎన్ఎస్‌జీ కమాండో సంతోష్ కుమార్‌కు దెబ్బలు తగిలాయి. దాడి చేసిన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి వేధింపులు భరించలేక దళిత వర్గానికి చెందిన సీఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకుంటే ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారా? సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్‌లో వైకాపా రౌడీషీటర్ దళిత ఎస్ఐ పై దాడిచేస్తే ఎందుకు అరెస్ట్ చేయలేదు? వీళ్లంతా పోలీసు అధికారులు కాదా? పెద్దిరెడ్డి అడుగులకు మడుగులొత్తే వారే పోలీసులా? ఇప్పటికైనా కళ్లు తెరిచి చంద్రబాబు మిగతా పర్యటన ప్రశాంతంగా జరిగేలా చూడాలి. డీజీపీ పదవీ బాధ్యతలు చేపట్టి రెండేళ్లైనా టీడీపీ వాళ్లెవరికీ అపాయింట్ మెంట్ ఇవ్వలేదు. వైసీపీ వాళ్లు వస్తే లేచి ఎదురెళ్లి స్వాగతం పలుకుతున్నారు. డీజీపీ సేవలు కేవలం వైసీపీ వారికే అందుతాయట? ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని వర్ల హితవు పలికారు.

### జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న చంద్రబాబు పర్యటనలో నిరసన ప్రదర్శనకు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్న

పౌరులకు రాజ్యాంగం కల్పించిన మానవహక్కులకు రాష్ట్రంలో భద్రత కరువవుతోందని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. అధికారపార్టీ ఆదేశాలకు తలొగ్గుతూ శాంతి, భద్రతలకు భంగం కలిగించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ముందుగానే డీజీపీకి లేఖ రాసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని జాతీయ మానవహక్కుల కమిషన్‌కు శనివారం రాసిన లేఖలో వర్ల ఫిర్యాదు చేశారు. అన్నమయ్య జిల్లా అంగళ్లులో శుక్రవారం చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న టీడీపీ కార్యకర్తలపై వెయ్యి మంది వైసీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. చంద్రబాబు కాన్వాయ్‌పై సైతం వైసీపీ గూండాలు రాళ్లు విసరడంతో ఎన్ఎస్‌జీ కమేండోలు చంద్రబాబుకు రక్షణగా నిలిచారు. పెద్ద ఎత్తున దాడి జరుగుతున్నా పోలీసులు విగ్రహాల్లా చూస్తూ ఉండిపోయారు. ప్రతిపక్షనేతపై జరుగుతున్న దాడిని అడ్డుకోకుండా నిస్తేజంగా చూస్తున్న పోలీసులను వీడియో చూడవచ్చు. వీడియోలను కూడా లేఖతో జత చేసి పంపిస్తున్నాను. అరెస్టులపై సుప్రీంకోర్టు ఆదేశాలను పోలీసులు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. పుంగనూరులో చట్టాన్ని అమలుచేసి శాంతిభద్రతల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని తన లేఖలో వర్ల రామయ్య కోరారు.

# రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సమయత్తం కావాలి

**ఐర్లాండ్‌లోని ఎన్.ఆర్.ఐ టీడీపీ సభ్యులకు వేమూరి రవి పిలుపు**



ఐర్లాండ్ (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ వివిధ విభాగాలను సమయత్తం చేసే పనిలో భాగంగా ఎన్ ఆర్ ఐ టీడీపీ ఐర్లాండ్ విభాగం ఆధ్వర్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకుపోవడం, నారా చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయటంలో ఎన్నారైల పాత్రపై ఐర్లాండ్ వేదికగ మేథోమధన సదస్సు జరిగింది. ఈ సన్నాహక సమావేశానికి ఐర్లాండ్ వ్యాప్తంగా ఉన్న ఎన్నారై టీడీపీ కార్యవర్గ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ ఎన్నారై టీడీపీ విభాగం అధిపతి రవి వేమూరు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ యూరప్ వ్యాప్తంగా ఎన్నారై టీడీపీని బలోపేతం చేయటం, ఇక్కడి ఎన్నారై సేవలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఎలా వినియోగించుకోబోతుందనే విషయాలను వివరించారు. అలాగే పార్టీలో ఎన్నారైల పాత్రతో పాటు రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాల్లో ఎన్నారైలకి భాగస్వామ్యం, పార్టీ సభ్యత్వ నమోదులోనూ ఎన్నారై టీడీపీ ఏ విధంగా పార్టీకి అదనపు బలంగ నిలుస్తుందో వివరిస్తూ జరిగిన సదస్సులో ఎన్నారైలలో మరింత ఉత్సుకత పరిచే విధంగా సాగింది.

ఐర్లాండ్ టీం చేస్తున్న వివిధ కార్యక్రమాలని రవి వేమూరికి డాక్టర్ కిషోర్ బాబు చలసాని వివరించారు. యువగళంలో వివిధ కార్యక్రమాలు అలానే యూరోప్ దేశాలు అయిన ఐర్లాండ్, స్విట్జర్లాండ్, నెథర్లాండ్స్, డెన్మార్క్, నార్వే, బెల్జియం, స్వీడన్, మల్టా, ఇటలీ, ఫిన్లాండ్, హంగరీ వంటి వివిధ మిత్ర దేశాలతో సమన్వయం చేసుకుంటూ యువగళం కార్యక్రమానికి వాలంటీర్స్‌కు ఉడత భక్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో యూరోప్ లోని వివిధ దేశాలలో ఉన్న ఎన్నారై టీడీపీ నేతలు కలిసి తాము చేసిన, చెయ్యబోతున్న కార్యక్రమాలని వివరించారు. 2024లో చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయటానికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కష్టపడతామని కిషోర్ బాబు వివరించారు. ఐర్లాండ్ టీం నుంచి కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు వేమూరి రవి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మనము అందరమూ ఇంకా కష్టపడి పని చేయాలని అలానే ఎన్నికల టైంకి సాధ్యమైనంత మంది ఎన్నారై టీడీపీ సభ్యులు ఇండియా వెళ్లి మన వంతు సహాయం చెయ్యాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ టీడీపీ ఐర్లాండ్ తరుపు నుండి అధ్యక్షులు భారత్ భాష్యం, కార్యవర్గ సభ్యులు, అధికార ప్రతినిధులు శ్రీనివాస్ పుత్త, రంగా గల్లా, శివ బాబు వేములపల్లి, అచ్యుత కిషోర్ కొత్తపల్లి, కోటేంద్ర లెళ్ళ, విజయ్ కృష్ణ చందోలు, సాయి పవన్ శర్మ, రామ్ వంగవోలు, రామకృష్ణ ఏలూరు, శుభకర రమినేని, జగన్ రెడ్డి ముత్తుముల, వెంకట్రావు, భగత్ తదితరులు హాజరైయ్యారు.

## పుంగనూరులో అల్లర్ల వెనుక ఉద్దేశం అదే

**చిత్తూరు జిల్లా ఎవరి జాగీర్ కాదన్న టీడీపీ నాయకులు పోలీసులు, వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టేందుకు యత్నించారని మండిపాటు**



శ్రీకాళహస్తి (చైతన్యరథం): పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకం రాష్ట్రమంతా చూసిందని టీడీపీ నేతలు మండిపడ్డారు. చంద్రబాబు పులివెందుల పర్యటన విజయవంతం కావడంతో వైసీపీ నేతలకు దిక్కుతోచని పరిస్థితి ఉందని అందుకే పుంగనూరులో అల్లర్లు ప్రేరేపించారని ఆరోపించారు. చిత్తూరు జిల్లా ఎవ్వరి జాగీరు కాదని, పుంగనూరు బైపాస్ నుంచి చంద్రబాబు వెళ్తుంటే దాడి చేయించాలని పెద్దిరెడ్డి కుట్ర పన్నారంటూ దుయ్యబట్టారు. చంద్రబాబుకి స్వాగతం పలికేందుకు వచ్చిన తెలుగుదేశం శ్రేణుల్ని పోలీసులే అనవసరంగా రెచ్చగొట్టారని మండిపడ్డారు. శ్రీకాళహస్తిలో శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు మీడియాతో మాట్లాడారు. పుంగనూరు బైపాస్ లో చంద్రబాబు వెళ్తుంటే... పట్టణంలోకి వస్తున్నారనే ప్రచారం పోలీసులే చేసి ఘర్షణలని ప్రేరేపించారని ఆరోపించారు. రైతులకు పరిహారం చెల్లించకుండా, అనుమతులు లేకుండా వేల కోట్ల దోపిడీ కోసం పెద్దిరెడ్డి తలపెట్టిన ప్రాజెక్టులను మాత్రమే చంద్రబాబు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. తన అవినీతిని చంద్రబాబు బయటపెడుతున్నారనే అక్కసుతోనే గొడవలు రేపారని విమర్శించారు. వైసీపీ రౌడీలు విచ్చలవిడి వీరంగం సృష్టిస్తుంటే పోలీసులు వారికే వంత పాడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల సాయంతోనే వైసీపీ శ్రేణులు దాడికి దిగారు. పులివెందుల పాలికేకకు తాడేపల్లి పిల్లి భయపడి దాడులు చేయిస్తోందన్న టీడీపీ నేతలు.. బాధితులపై తప్పుడు కేసులు ఉపసం హరించుకుని ఎస్పీ ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

**పోలీసులే రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు : కిషోర్ కుమార్ రెడ్డి**

14 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబును అడ్డుకున్న తీరు దుర్మార్గమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, కిషోర్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. రామచంద్రారెడ్డి, ఆయన సోదరుడి అరాచకం మితిమీరిపోయింది. పోలీసులు, రామచంద్రారెడ్డి ఇచ్చిన రూట్ మ్యాప్ ప్రకారం చంద్రబాబు పర్యటించాలా..? పుంగనూరులో దాదాపు 2వేల మందిని జమచేసుకుని చంద్రబాబును అడ్డుకోవాలని పథకం వేశారు. చంద్రబాబును అడ్డుకోవాలన్నదే వారి టార్గెట్. మా కార్యకర్తలు చంద్రబాబుకు స్వాగతం పలకడానికి వెళ్తే.. పోలీసులు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు.

**దాడికి ప్రతిదాడి చేస్తాం : భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

పోలీసులు, వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రారెడ్డీ.. మేమేం మహాత్మాగాంధీ వారసులం కాదు.. కొడుతుంటే కొట్టించుకోవడానికి. దాడికి ప్రతిదాడి తప్పకుండా ఉంటుంది. పోలీసులు శాంతి భద్రతలు పర్యవేక్షిస్తారని సంయమనం పాటించామన్నారు.

**వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు : దేవినేని ఉమామహేశ్వరరావు**

జూనియర్ ఐపీఎస్ అధికారులు.. వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్లే వైసీపీ గూండాలు రాళ్లు, కర్రలతో అంగళ్ళు, పుంగనూరులో విధ్వంసానికి పాల్పడ్డారని దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆయా ప్రాంతాల్లో ఓటమి భయంతోనే ఈ దుర్మార్గాలకు పాల్పడ్డారు. అక్కడ ఎస్పీని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## అమర్ రాజా ఉద్యోగులపై వైసీపీ మూకల దాడి





పుంగనూరు (చైతన్యరథం): పుంగనూరు ఘటన నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా బంద్ కు వైసీపీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో చిత్తూరులో అమర్ రాజా సంస్థ బస్సును వైసీపీ నేతలు ఆపి టైర్ గాలి తీశారు.

**ఘటనపై మండిపడ్డ చంద్రబాబు, లోకేష్**

బస్సులోని ఉద్యోగులపై దాడి చేశారు. ఈ ఘటనను టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. బస్సుపై దాడి ఘటన వీడియోను పరిశీలించారు. వైసీపీ చర్యలతో ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చెప్పారు. ఇప్పటికే అమర్ రాజా తెలంగాణకు తరలిపోయిందని తెలిపారు. ఇలాంటి దాడులు చూస్తే ఎవరైనా పరిశ్రమలు పెడతారా? అని ప్రశ్నించారు. జగన్ ఫ్యాక్షన్ పాలనలో ప్రజాస్వామ్యం మరోసారి ఖూనీ అయిందని ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. బంద్ పేరుతో వైసీపీ అల్లరి మూకలు దాడులు చేస్తున్నాయని దుయ్యబట్టారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మరోవైపు పూతలపట్టులో చంద్రబాబు పర్యటన సందర్భంగా కట్టినట్టి తెలుగుదేశం బ్యానర్లను వైసీపీ నాయకులు చించేయడం.. ఉద్రిక్తతకు దారితీసింది. టీడీపీ శ్రేణులు రోడ్డుపైద్దు నిరసనకు దిగగా.. వైసీపీ నాయకులూ పోటీకి కూర్చున్నారు. టీడీపీ, వైసీపీ పోటాపోటీగా ధర్నా చేపట్టారు.

## కుప్పంలో రెచ్చిపోయిన వైసీపీ అల్లరి మూకలు

కుప్పం (చైతన్యరథం): ఉమ్మడి చిత్తూరు జిల్లా అంగళ్లు, పుంగనూరు ప్రాంతాల్లో వైసీపీ అల్లరి మూకలు సృష్టించిన రణరంగం అంతా ఇంతా కాదు. అందులో చాలా మంది వరకు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. అయితే ఆ ఘటన మరువకముందే.. మరోసారి వైసీపీ అల్లరిల్ల మూకలు రెచ్చిపోయాయి. ఈసారి కుప్పంను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడ్డాయి. పుంగనూరు దాడి ఘటనపై వైసీపీ నేతలు జిల్లా బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ నిరసనలో భాగంగా శుక్రవారం అర్ధరాత్రి కుప్పంలో వైసీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారు. తమిళనాడులోని క్రిష్ణగిరి నుంచి తిరుమల వెళ్తున్న కుప్పం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుపై దాడి చేశారు. ఈ దాడితో




బస్సులో ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురైయ్యారు. శనివారం ఉదయం వరకూ బిక్కుబిక్కుమంటూ ఆర్టీసీ బస్టాండ్లోనే గడిపారు. వైసీపీ నేతల దాడిలో ఆర్టీసీర్టీ బస్సు పాక్షికంగా దెబ్బతింది. కాగా పుంగనూరు దాడి ఘటనకు నిరసనగా వైసీపీ బంద్ నేపథ్యంలో.. చిత్తూరు జిల్లా వ్యా ప్తంగా ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. ముందస్తు ప్రకటన లేకుండా బస్సులు నిలిపివేతతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కుప్పంలో బంద్ పాటించాలంటూ వైసీపీ కార్యకర్తలుర్త దుకాణాలను బలవంతంగా మూసివేయించారు. ఓ వస్త్ర దుకాణంలోని వస్త్రాలను బయటపడేసి బెదిరింపులకు పాల్పడ్డారు.

## పల్నాడులో బరితేగించిన వైసీపీ గూండాలు

**- టీడీపీ సానుభూతిపరుడు మామిళ్లపల్లి కోటయ్య కుటుంబ సభ్యులపై దాడి -**



పల్నాడు (చైతన్యరథం): ఎద్దులు తమ పాకలోకి వచ్చాయనే విషయంలో చోటు చేసుకున్న వివాదం.. చినికి చినికి గాలి వానలా మారి దాడులకు దారితీసింది. వైసీపీకు చెందిన వ్యక్తులు తాము ఏమి చేసినా చెల్లుతుందనే ధీమాతో దాడులకు తెగబడుతున్న పరిస్థితి నెలకొంది. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం బోదలవీడులో టీడీపీ సానుభూతి పరుడు మామిళ్లపల్లి కోటయ్య, మందలపు లక్ష్మీ, మామిళ్లపల్లి శిరీషపై గ్రామ వైసీపీ నేత నంబూరి కృష్ణమూర్తి, భూషయ్య, శ్రీను రాడ్లు, కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, మూడు రోజులుగా తమ కుటుంబంపై వైసీపీ నేతలు ఇలా దాడులకు తెగబడుతున్నారని బాధితులు వాపోయారు. ఈ ఘటనలో గాయపడ్డ బాధితులను మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, మూడురోజులుగా తమపై దాడులు జరుగుతున్నా కేసు నమోదు చేయలేదని బాధితుల మండిపడుతున్నారు. తమకు ప్రాణహాని ఉందని.. రక్షణ కల్పించాలని కోరారు. బాధితులను టీడీపీ నాయకులు పరామర్శించారు.

## శ్రీకాళహస్తిలో టీడీపీ ఫ్లెక్సీలు తొలగింపు

**- అడ్డుకున్న టీడీపీ నేతలు... పురపాలక శాఖ అధికారులపై మండిపాటు -**

శ్రీకాళహస్తి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేపట్టినట్టి 'ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' పర్యటనను అడ్డుకునేందుకు అధికారపార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబు పర్యటనను పురస్కరించుకుని టీడీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన బ్యానర్లను, ఫ్లెక్సీలను, పార్టీ జెండాలను చించేసి విధ్వంసం సృష్టిస్తున్నారు. తాజాగా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో చంద్రబాబునాయుడి పర్యటనకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించేందుకు పురపాలక సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో పురపాలక సిబ్బంది టీడీపీ ఫ్లెక్సీలను తొలగించేందుకు



ప్రయత్నిస్తుండగా.. టీడీపీ కార్యకర్తలు అడ్డుపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈరోజు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శ్రీకాళహస్తిలో పార్టీ శ్రేణులు స్వాగత ఫ్లెక్సీలు, పార్టీ జెండాలు ఏర్పాటు చేశారు. టీడీపీ ఫ్లెక్సీలను తొలగించేందుకు శ్రీకాళహస్తి పురపాలక సిబ్బంది ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలుర్త .. అనుమతులున్నా కూడా ఫ్లెక్సీలు ఎందుకు తొలగిస్తున్నారు..? అంటూ అడ్డుపడ్డారు. దీంతో పురపాలక శాఖ అధికారులు టీడీపీ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. పురపాలక సిబ్బంది తొలగించిన ఫ్లెక్సీలను టీడీపీ నేతలు మళ్లీ ఏర్పాటు చేశారు.



## టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

**శ్రేణులకు ఎం ఎం కొండయ్య పిలుపు**

చీరాల (చైతన్యరథం): టీడీపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని ఆ పార్టీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య, నియోజకవర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతినెలా నిర్వహించే సమన్వయ కమిటీ సమావేశం శనివారం కొత్త పేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కమిటీలు పూర్తి చేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలలో ఉత్సాహంగా ఉన్న వారిని గుర్తించి పదవులు ఇవ్వాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చలు జరిపారు. వచ్చే వారంలో పెద్ద ఎత్తున చేరికలను ఘనంగా నిర్వహించను న్నట్లు చెప్పారు. కాగా, నూతనంగా ఎన్నికయిన చీరాల మండల టీసీ సెల్ అధ్య క్షుడు అంగిరేకుల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి క్రోసూరి శ్రీనివాస్‌లు కొండయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌతరపు జనార్దన్, నాశిక వీర భద్రయ్య గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం, లావేటి శ్రీనివాస తేజ, గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మూడో విడత ట్రాక్టర్లు, రోటవేటర్లు పంపిణీ చేసిన కేశినేని నాని

- రైతులకు ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపాటు
- చంద్రబాబుపై జరిగిన రాళ్లదాడిని ప్రధాని దృష్టి తీసుకెళ్తాం



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ పాలనలో అన్నదాతలకు ఆదరణ కరువైందని, ప్రకృతి వైపరీత్యాలక కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీపీ ఎంపీ కేశినేని నాని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకి మూడో విడత ట్రాక్టర్లు, రోటవేటర్లు పంపిణీ కార్యక్రమాన్ని నాని శనివారం చేపట్టారు. రాయితీతో కూడి ట్రాక్టర్లను రైతులకు అంద జేశారు. ఈ సందర్భంగా కేశినేని నాని మాట్లాడు తూ... తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా రైతు రథాల పేరిట భారీ సబ్సీడీతో రైతులకు ట్రాక్టర్లు అందించామన్నారు. చిన్నసన్న కారు రైతులకి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో ట్రాక్టర్ తయారీ సంస్థలతో మాట్లాడి రైతులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం చేపట్టామని నాని తెలిపారు. రైతులందరు ట్రాక్టర్ ఏ విధంగా చూసినా రాష్ట్రంలో రైతాంగం అన్ని రకాలుగా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది. వ్యవసాయంలో రైతుకు అన్ని విధాల ఉపయోగపడే కీలకమైన ట్రాక్టర్లను సబ్సిడీతో ట్రాక్టర్లును రైతులకు అందించామని ట్రాక్టర్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెలాఖరులో విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఆటో డ్రైవర్ల కి రాయితీతో ఆటోలు కూడా ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు.

పుంగనూరు ఘటనపై ప్రధానికి ఫిర్యాదు చేస్తాం

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బాగోలేదని పుంగనూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై జరిగిన రాళ్లదాడి విషయాన్ని ప్రధాని మోది దృష్టికి తీసుకువెళ్తామని కేశినేని నాని వ్యాఖ్యానించారు. టీడీపీ ఎంపీల బృందం సోమవారం ప్రధాని మోదీని కలుస్తున్నామని తెలి పారు. జగన్ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందన్న ఆయన... జగన్ పాలన లో ఏ వర్గం వారు సంతోషంగా లేరని, శాంతిభద్రతలు సరిగా లేకుంటే అభివృద్ధి జరగదన్నారు. వైసీపీ మీద వ్యతిరేకత పెరిగినందునే దాడులకు పాల్పడు తున్నారని, చంద్రబాబుపైనే దాడులు జరుగు తుంటే.. సామాన్యుల సంగతేంటి? ఐఏఎస్‌లీ ఐపీఎస్ అధికారులు నేతల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేయాలని కేశినేని నాని సూచిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే నారాయణ ప్రసాద్(అన్న), ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మసాని సుబ్బారావు, కాజ రాజకుమార్, కొండపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిబాబు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యదర్శి శ్రీ వాసం మునెయ్య, మాజీ డెప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణ, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, రాష్ట్ర మైనారిటీ నాయకులు శ్రీ ఎం ఎస్ బేగ్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ కు జడ్ క్యాటగిరి భద్రత కల్పించాలి

- కేంద్రానికి డీజీపీ సిఫార్సు చేయాలని కోరిన గుంటూరు జిల్లా తెలుగుయువత నేతలు



గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ అరాచకం రోజు రోజుకు పెరిగిపోతుందని, ప్రభుత్వం తమ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌లపై దాడులకు తెగబడుతున్న ఘటనలపై పోలీసులు దృష్టి సారించాలని వై క్యాటగిరీ భద్రతలో ఉన్న లోకేష్ కి వెంటనే జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించే విధంగా రాష్ట్ర డీజీపీ కేంద్ర హోం శాఖకు సిఫార్సు చేయాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తెలుగుయువత నేతలు గుంటూరు, పల్నాడు జిల్లాల ఎస్పీలకు వినతిప్రతాలు అందజేశారు. రాష్ట్రంలో అధికార పార్టీ కవ్వింపు చర్యలు దాడులతో ప్రతిపక్షాలకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పుంగనూరు పర్యటన నేపథ్యంలో జరిగిన రాళ్ల దాడి హింసకాండ బాధాకరమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లు శాంతిభద్రతల సమస్యల నేపథ్యంలో ప్రస్తుతం వై క్యాటగిరీ భద్రతలో ఉన్న యువనేత నారా లోకేష్ జెడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని కోరారు. ప్రస్తుతం నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరుగుతోందని, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఐటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచుమర్తి శేషు, టీఎన్టియూసి రాష్ట్ర మదమంచి శ్రీనివాస్రావు ,జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష నాయకుడు, కార్యకర్తలపై దాడి అమానుష్యం

- కడప జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా



కడప (చైతన్యరథం): సాగునీరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అంగళ్లు వద్దకు రాగానే వైఎస్‌ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు జడ్ ప్లస్ కేటగిరీ భద్రతలో వున్న ఒక్క నాయకుడి పైన రాళ్ల దాడికి దిగడం నీచమైన చర్య అని కడప జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. పుంగ నూరు బైపాస్ సమీపములో వైఎస్‌ఆర్సీపీ నాయకులు అసలు షెడ్యూల్ లేని చంద్రబాబునాయుడు పుంగనూరు పర్యటన అడ్డుకుంటా మని అంటూ టీడీపీ కార్యకర్తలను రెచ్చ గొట్టిన వారిని వదిలిపెట్టి, టీడీపీ కార్యకర్తల పైన పోలీసులు దాడి చెయ్యడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే కనుమరుగైన ప్రజాపరిపాలన కాస్త ఇంకా దిగజారిపోవడం చూస్తూంటే రాష్ట్రములో ఒక్క నియంత అయిన హిట్లర్ పరిపాలన చేస్తున్నట్టు వుంది. ఇలాంటి సంఘటనలు చూస్తుంటే మనం అసలు స్వతంత్ర భారతదేశంలోనే వున్నామా అనే ఆలోచన వచ్చే లాగా చేస్తున్నారన్నారు. మరో 6 నెలల్లో రాబోతున్న సాధారణ ఎన్నికల్లో ప్రజలు జగన్ కి బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే, టీడీపీ కార్యకర్తల పైన ఎవరు అయితే దాడులు చేసారో ఒక్కరినీ కూడా వదిలిపెట్టే ప్రసక్తి లేదు అని కడప జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ నాయకులు రవి శంకర్, గోపాల్ , టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రామాంజనేయులు మరియు శేషా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దేవాంజనేయులు, సుబ్బయ్య టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పదవిని అడ్డుపెట్టుకొని మైనింగ్ మాఫియా చేస్తున్న పెద్దిరెడ్డి

- పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక కపటి సన్యాసి
- వివేకా హత్య కేసు చంద్రబాబు బయటకు తేవడాన్ని జీర్ణించుకోలేక జగన్ చేస్తున్న కుట్ర
- ఎస్పీ రిశాంత్ రెడ్డి, పెద్దిరెడ్డిపై విచారణ జరపాలని డిమాండ్
- మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి



పెందుర్తి (చైతన్యరథం): పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక కపటి సన్యాసి అని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావే శంలో బండారు మాట్లాడుతూ.. మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని పెద్దిరెడ్డి మైనింగ్ మాఫియా చేస్తున్నారని అన్నారు. వివేకా హత్య కేసు చంద్రబాబు బయటకు తేవడాన్ని సీఎం జగన్ భరించలేకపోతున్నారని, అందు కే చంద్రబాబు పర్యటనలో వైసీపీ మూకలతో దాడిని పాల్పడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని ఆయన అన్నారు. చంద్రబాబు పై, టీడీపీ కార్యకర్తలు పై దాడి జరుగుతుంటే ఎస్పీ రిశాంత్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నిం చారు. జెడ్ కేటగిరి ఉన్న చంద్రబాబు కు పోలీసులు భద్రత కల్పించడంలో విఫలం అయ్యారు. ఎస్పీ రిశాంత్ రెడ్డి, పెద్దిరెడ్డి చేసున్న ఎర్రచందనం మాఫియా పై జ్యూడిషి యల్ విచారణ జరిపిస్తామని అన్నారు. యాదవ నాయకులు రామచంద్ర యాదవ్ పార్టీ పెట్టుకొని ప్రజలకు సేవ చేదామని వస్తే ఆయనను పెద్దిరెడ్డి చంపాలని చూసా రు . చంద్రబాబుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని భద్రత కల్పించాలి సెంట్రల్ ప్రొటె క్షన్ ఫోర్స్ ను చంద్రబాబు పర్యటనకు కేటాయించాలి నిన్న చంద్రబాబు పర్యటన లో జరిగిన దాడులు పై మా నాయకులు కేంద్ర హోంమంత్రికి పిర్యాదు చేశారు. అనకాపల్లి లో సెక్షన్ 30 ఎందుకు పెట్టారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ వస్తున్న నేపథ్యంలో విసన్నపేట భూములు పరిశీలిస్తారని సెక్షన్ 30 పెట్టారు అని అన్నారు. అనకాపల్లి లో సెక్షన్ 30 ఎందుకు పెట్టారో మంత్రి అమర్నాథ్ చెప్పాలన్నారు. విసన్నపేటలో ప్రభుత్వ భూములను వైసీపీ నేతల కబ్జాలకు పాల్పడ్డారు. పవన్ కళ్యాణ్ పరిశీలనకు వస్తుంటే వైసీపీ నేతలు భయపడుతున్నారు లులు సంస్థకు కేటాయిం చిన భూములను కారు చౌకగా కట్టబెట్టాలని చూస్తున్నారు. ఈ భూములను వైసిపి అను వాయులకు చెందిన కంపెనీకి కట్టబేట్టాలని చూస్తున్నారు వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ , జిల్లా కలెక్టర్లు సంస్థకు కేటాయించిన భూములను పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించాలని, లేదంటే తెలంగాణ తరహాలో ఓపెన్ ఆక్షన్ వేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## కొడుమూరులో కూలిన ఉల్చాల గ్రామ తుమ్మల వాగు బ్రిడ్జి

- బ్రిడ్జిని పరిశీలించిన కొడుమూరు నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి ఆకెపోగు ప్రభాకర్



కొడుమూరు (చైతన్యరథం) : నియోజక వర్గము లోని కర్నూల్ రూరల్ మండల పరిధిలోని ఉల్చల గ్రామ తుమ్మల వాగు బ్రిడ్జి రాత్రి కూలటంతో హుటాహుటీన టీడీపీ బృందంతో వెళ్లి పరిశీలించడం జరిగింది. బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం ఇంచార్జి అక్కడ గ్రామ ప్రజలను బ్రిడ్జి కూలడానికి కారణం అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇంఛార్జితో గ్రామ ప్రజలు ఇక్కడ పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా చెయ్యటమే కాక పరిమితికి మించి ఇసుక రవాణా చెయ్యటమే బ్రిడ్జి కూలడానికి కారణమని తెలపటం జరిగింది. ఈ బ్రిడ్జి పెద్ద ఎత్తున అక్రమ ఇసుక పరిమితికి మించి రవాణా ఉండటం వల్ల కూలిందని ఈ బ్రిడ్జి వల్ల రాకపోకలకు ఇబ్బందని, గ్రామ ప్రజలు ఈ ఉల్చల బ్రిడ్జి మీదే వెళ్తారని, ఎమర్జెన్సీ ప్రాతిపదికన బ్రిడ్జి త్వరగా నిర్మించాలని, లేకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ బ్రిడ్జినీ త్వరగా నిర్మించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

అలాగే స్పందనకు అర్జీ ఇస్తామని, అర్ అండ్ బీ అధి కారులకు కూడా వినతి పత్రం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కర్నూల్ మండల అధ్యక్షుడు శివ శంకర్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, పార్లమెంట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి శేక్షవలి,యూనిట్ ఇంఛార్జి బషీర్ అహ్మద్, నాగేశ్వర్‌రావు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘర్షణలో గాయపడిన కార్యకర్తకు సాయం చేసిన కందికుంట వెంకటప్రసాద్

కదిరి (చైతన్యరథం) : కదిరి రూరల్ కుమ్మరి వాండ్లపల్లి పంచాయతీ సున్నపు గుట్ట తండా చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కె.రమణ నాయక్ ప్రమాదవశాత్తు గాయపడి కదిరి ప్రభు త్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని కదిరి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆసుపత్రికి వెళ్లి, పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రూరల్ మండలానికి చెందిన నాయకులు పాల్గొనడం జరిగింది.



## బంద్ పేరుతో అమర్‌రాజా సిబ్బందిపై దాడి చేయడం దారుణం

- ఏపీలో ఉన్నామా? ఆఫ్ఘనిస్తాన్ లో ఉన్నామా?
- వైసీపీ మూకలు రౌడీయిజాన్ని పోలీసులు అడ్డుకోలేక పోవడం దుర్మార్గం
- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



చిత్తూరు (చైతన్యరథం) : బంద్ పేరుతో అమర్ రాజా సిబ్బందిపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడటం దుర్మార్గమని, అమర్ రాజా కంపెనీ బస్సుపై దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు అడ్డుకోకపోవడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. పుంగనూరు ఘటనపై వైసీపీ నేతలు జిల్లా బందుకు పిలుపు ఇస్తే ప్రజల నుంచి కనీస స్పందన లేకపోవడంతో వైసీపీ మూకలు ప్రజల్ని భయభ్రాంతుల్ని చేయాలనే దాడులకు తెగబడుతున్నారని అన్నారు. వేలాది మంది ఉపాధి కల్పించేటు వంటి అమర్ రాజా సంస్థ సంబంధించిన వాహనాలపై దాడి చేయడం అందులో, పని చేస్తున్న చిరుద్యోగుల్ని కొట్టడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. బందులో భాగంగా చిత్తూరు పట్టణంలో అన్నా క్యాంటీన్, సెల్ ఫోన్ షాపుల్ని, ఇతర దుకాణాల్ని దాడి చేసి డబ్బులు కూడా లూటీ చేయటం వైసీపీ మూకల అరాచకానికి నిదర్శనమన్నారు. ఇంత జరుగుతున్న ముఖ్యంగా పోలీసులు చోద్యం చూడటం దారుణమన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రజలు భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమని బతుకుతున్నారని, చిత్తూరు జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని తాలిబాన్‌లు పరిపాలిస్తున్నారా? అనే అనుమానం కలుగుతోందన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా ఇటువంటి అరాచకం జరిగి ఉండదేమోనని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వైసీపీ నేతల బంద్ తో చిరు వ్యాపారులు, రోజువారి కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారని అన్నారు.

## చంద్రబాబుపై, కార్యకర్తల పై దాడి అమానుషం

- ఖండించిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



కడప (చైతన్యరథం) : పులివెందులలో ప్రజలు ఇసుకేస్తే రాలనంతగా భారీగా ప్రజలు రావడంతో ఉమ్మడి చిత్తూరు జిల్లా లో వస్తున్నారని జీర్ణించుకోలేని ప్రభుత్వం, మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి, వైసీపీ కార్యకర్తల ముసుకులో కొంత మంది రౌడీ మూకలతో రాళ్లు దాడి చేయించి, టీడీపీ కార్యకర్తలకు తలలు పగిలేలా గాయ పరి చిన చర్యలను టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ తీవ్రంగా ఖండిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలమీద అలుపెరగని పోరాటం చేస్తున్న చంద్ర బాబు కాన్వా యిని అంగళ్ళు, పూతల పట్టు, పుంగ నూరులలో అడుగడుగునా భారీ క్రేన్లు రోడ్డుకు అడ్డంగా పెట్టి ప్రభుత్వం, పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి అనుచరులు దౌర్జన్యంగా అడ్డు కుంటుంటే పోలీస్‌లు అడ్డుకోవాల్సింది పోయి గాయపడిన టీడీపీ కార్యక ర్తలను పోలీస్ వారు కొట్టడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. ఎంత అడ్డుకున్న ప్రజలకోసం, చంద్రబాబు నాయుడుకి మద్దతుగా కార్యకర్తలు విరోచ్చితంగా పోరాడుతు న్నారన్నారు.

## నిరసన కార్యక్రమానికి వెళ్తారనే హౌస్ అరెస్టు



హిందూపురం (చైతన్యరథం) : చంద్రబాబు నాయుడు యుద్ధభేరి పర్యటనలో పుంగనూరు అంగల్లులో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు, గుండాలు రాళ్ల దాడి చేయడాన్ని ఖండిస్తూ హిందూపురం పట్టణంలో టీడీపీ నాయకులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్తున్నారు అనే విషయం తెలుసుకున్న పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా లేపాక్షి మండల టీడీపీ కన్వీనర్ ఈ జయప్ప, మండల టిడిపి నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు.

# లోకేష్ పాదయాత్రతో వైసీపీకి ఓటమి భయం

- యువగళం పాదయాత్రలో లోకేష్ తో కలిసి నడిచిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట/ వినుకొండ (చైతన్యరథం): ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లోకొచ్చిన ప్రతిపక్షపార్టీ నాయకులను అడ్డుకోవడం మాని.. ప్రజా సమస్యలపై జగన్ దృష్టి పెట్టాలంటూ మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు హితవు పలికారు. వైసీపీ లేని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పులివెందులలో చంద్రబాబు పర్యటనకు వచ్చిన స్పందన చూసి జగన్ బెంబేలెత్తిపోయారని.. అందుకే పుంగనూరులో విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. పల్నాడు జిల్లా ఈపూరు మండలంలో జరిగిన యువగళం పాదయాత్రలో పాల్గొని లోకేష్‌తో కలిసి ప్రత్తిపాటి నడిచారు. బొమ్మరాజుపల్లిలో లంబాడీలతో జరిగిన ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమం ద్వారా చంద్రబాబు ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చంద్రబాబు, లోకేష్ ప్రజాక్షేత్రంలో పర్యటిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ అరాచకాలు ఐదు కోట్ల ప్రజలు చూశారని.. సొంత పార్టీ వాళ్లే చీదరించుకునే స్థాయికి దిగజారారని పేర్కొన్నారు.

చంద్రబాబు పర్యటన, లోకేష్ యువగళంతో వైసీపీ ప్రభుత్వ పతనం తప్పదని తెలిసి ఆ పార్టీ నేతల్లో వణుకు పుట్టిందన్నారు. విధ్వంసం సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. చంద్రబాబును హత్య చేయించే ఆలోచనలో భాగంగానే చంద్రబాబుపై రాళ్ల దాడికి పాల్పడ్డారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్రకు రోజురోజుకూ ప్రజా మద్దతు పెరుగుతోందని తెలిపారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దోపిడీ, దౌర్జన్యంపై ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు.

## నారా లోకేష్ సహకారంతో .. 40 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ



- ఇప్పటి వరకు 20 బ్యాచ్ ల ద్వారా 800 కుట్టు మిషన్లు ఉచితంగా అందజేత

మంగళగిరి (చైతన్యరథం) : మంగళగిరి నియోజకవర్గంలో మహిళలను ఆర్థికంగా ఎదిగేవిధం గా చేయడమే నారా లోకేష్ లక్ష్యమని నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు అరుద్ర భూలక్ష్మి అన్నారు. స్త్రీ శక్తి కార్యక్రమంలో భాగంగా 20వ బ్యాచ్‌లో తాడేపల్లి పట్టణం, మండలానికి చెందిన 40 మంది మహిళలు 60 రోజులపాటు శిక్షణ పూర్తి చేసుకున్నారు. వీరికి మంగళగిరి టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎమ్మెస్సెస్ భవన్‌లో శనివారం సర్టిఫికెట్లు, ఉచితంగా కుట్టుమిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మహిళ సాధికారత కోసం, ఆర్థిక పరిపుష్టత కోసం నారా లోకేష్ స్త్రీశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే ఆ కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తూనే 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు 'ఆడబిడ్డ నిధి' కింద నెలకు రూ.1500లు, దీపం పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడంతో పాటు 'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు ఏటా రూ. 20 వేలు ఆర్థిక సాయం, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం, నిరుద్యోగులకు నెలకు రూ. 3వేలు ఆర్థిక సాయం అందజేస్తారని చెప్పారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ టీడీపీ మహిళ అధ్యక్షురాలు అన్నె కుసుమా, తాడేపల్లి మండల టీడీపీ మహిళ అధ్యక్షురాలు బొర్ర కృష్ణవందన, నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షురాలు పత్రిపల్లి కృష్ణవేణి, మొహమాటం విశాల తదితరులు పాల్గొన్నారు.

## కాన్వాయ్ పై దాడి హేయమైన చర్య

- రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు



జగ్గంపేట (చైతన్యరథం) : మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్ పై వైసీపీ గుండాల దాడిని హేయమైన చర్యగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో తంబలపల్లి, పుంగనూరు నియోజవర్గాల్లో అశేష జనవాహిని మధ్య చంద్రబాబు రోడ్ షో జరుగుతుండగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు రాళ్లతో దాడి చేసి పలువురిని గాయపరిచారు. అనంతరం పలు వాహనాలు పలు షాపులు దగ్ధం చేశారు. రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, కూడా గాయాలు అయ్యాయి. జగన్మోహన్ రెడ్డికి ఒకటే ప్రశ్నిస్తున్నానని నువ్వు ప్రతిపక్షనేతగా రెండు సంవత్సరాల పాటు పాదయాత్ర చేస్తే నీకు ఏ అడ్డంకులు కలిగించకుండా పాదయాత్రకు సహకరించి సెక్యూరిటీ కూడా ఏర్పాటు చేస్తే ఈరోజు నువ్వు చేసేది ఏమిటి ఇదే సైకో చర్యలు అంటారు. ఇప్పటికైనా గుర్తెరిగి టీడీపీనాయకులు పైన కార్యకర్తల పైన దాడులు మానుకోలేదంటే రేపు రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మీకు తగిన గుణపాఠం చెప్తామని సోషల్ మీడియా వేదికగా అడబాల హెచ్చరించారు.

# ఏపీలో ప్రజాస్వామ్యం బతికే ఉందా..?

- సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి

పెనుకొండ (చైతన్యరథం) : జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద ఖండిస్తూ పెనుకొండలో చేపట్టిన నిరసన కార్యక్రమా నికి వెళ్తుండగా పోలీసులు బికె. పార్థసారథిని ముందస్తు అరెస్ట్ చేసారు ఈ సందర్భంగా పోలీస్‌లతో మాట్లాడుతూ..ఈ రాష్ట్రంలో నిరసనలు చేసే హక్కు లేదా అంటూ మండిపడ్డారు ఏపీలో ప్రజాస్వామ్యం ప్రమాదం లో పడింది. జెడ్ ప్లస్ భద్రత ఉన్న ప్రతిపక్ష నేత రాష్ట్రంలో పర్యటించే పరిస్థితి లేదంటే ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. చంద్రబాబు పర్యటను అడ్డుకునేందుకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిం చారు. టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నాయకులు దాడి చేస్తుంటే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిం చారు. పోలీసుల తీరు వల్లే ఈరోజు సంఘటన జరిగింది. వ్యవస్థలను నిర్వీర్యం చేయడం ప్రజాస్వా మ్య మనుగడకే ప్రమాదం, జడ్ ప్లస్ భద్రత ఉన్న నాయకుడి పర్యటనలోకి అల్లరి మూకలు చొరబడే వరకు పోలీసులు ఏం చేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజుగా అభివర్ణిం చారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర మొత్తం పాదయాత్ర చేసినప్పుడు పూర్తి భద్రత కల్పించింది. తెలుగుదేశం ప్రభుత్వం దాన్ని జగన్ మర్చిపోయి ప్రవర్తిస్తున్నారు,చంద్రబాబు పర్యటనలకు, లోకేష్ పాదయాత్రకి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టటంతో ముఖ్యమంత్రికి ఓటమి భయం పట్టుకుంది, వైసిపి అరాచకాలకు తెలుగుదేశం పార్టీ బెదిరే సమస్య లేదు అంటూ ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి,జగదీశ్, దండుకేశవ, బాలలోకేష్, కోరే విశ్వనాథ్, కప్పల నరేష్, శివ, జగదీశ్, కుమార్, వీరానంద,అశ్వర్థ,తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా భూకక్ష్య నుండి చంద్రుడి కక్ష్యలోకి చంద్రయాన్-3

- ఇప్పటి వరకు భూకక్ష్య పూర్తి చేసిన ఇక చంద్రుడి చుట్టూ తిరగనుంది
- మూడింట రెండొంతుల ప్రయాణం పూర్తి చేసిన వ్యోమనౌక




**బెంగళూరు:** జాబిల్లిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) గత జూలై 14న ప్రయోగించిన చంద్రయాన్-3 తన సుదీర్ఘ ప్రయాణంలో కీలక ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. భూకక్ష్య నుండి చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టే ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతంగా పూర్తి చేశారు. శనివారం రాత్రి 7.15 గంటలకు చంద్రుడి కక్షలోకి చంద్రయాన్-3 వెళ్లింది. ఈ కక్ష్యలో చంద్రయాన్-3 పద్దెనిమిది రోజుల పాటు తిరగనుంది. అగస్టె 23 లేదా 24న చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండ్ కానుంది. చంద్రయాన్-3 ఇప్పటి వరకు భూమి చుట్టూ కక్ష్యలను పూర్తి చేసుకుంది. ఇక నుండి చంద్రుడి చుట్టూ చక్కర్లు కొట్టనుంది. బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్ వర్క్ నుండి దీనిని చేపట్టింది. ఈ వ్యోమ నౌక తన ప్రయాణంలో ఇప్పటికి మూడింట రెండొంతులను పూర్తి చేసింది.

## ప్రధాని మోదీ సరికొత్త రికార్డ్..

- దేశంలోని 508 రైల్వే స్టేషన్లకు మహర్దశ



**ఢిల్లీ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను స్మార్ట్ రైల్వే స్టేషన్‌లు మార్చబోతోంది. రైల్వే స్టేషన్లను పునర్నిర్మించడమే కాకుండా ఆధునీకరించనున్నారు. ఈ రైల్వే స్టేషన్లు స్మార్ట్ సిటీలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండనున్నాయి. సరిపోతాయి. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి ఈ పెద్ద బహుమతిని అందించనున్నారు . అగస్టు 6న దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్లు పునరాభివృద్ధి చెందుతాయి. ప్రధాని మోదీ దీనికి శంకుస్థాపన చేస్తారు. భారతదేశంలోని రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేయబడతాయి. అభివృద్ధి పథంలో దూసుకుపోయిన తర్వాత ఈ రైల్వేస్టేషన్లు ప్రపంచ స్థాయికి చేరు కోనున్నాయి. ఇందులో 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి. వీటిలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలో 55, బీహార్‌లో 49, మహారాష్ట్రలో 44, పశ్చిమ బెంగాల్‌లో 37, మధ్యప్రదేశ్‌లో 34, అస్సాంలో 32, ఒడిశాలో 25, పంజాబ్‌లో 22, గుజరాత్, తెలంగాణలో ఉన్నాయి. నేడు ప్రధాని నరేంద్ర మోదీ ఆ స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకంలో దేశంలోని మొత్తం 1309 రైల్వే స్టేషన్ల రూపు రేఖలు అద్భుతంగా మారనున్నాయి. ఈ పని మొత్తం వ్యయం 24,470 కోట్లకు పైగా ఉంటుంది. ఈ నిధులతో ఈ స్టేషన్లను స్మార్ట్‌గా తీర్చిదిద్దనున్నారు. ఈ రైల్వే స్టేషన్లను సిటీ సెంటర్‌లో అభివృద్ధి చేయనున్నారు.

## అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

- వచ్చే ఏడాది జనవరి మూడో వారంలో రామజన్మభూమి ఆలయం ప్రారంభం
- ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం పంపనున్న ట్రస్ట్ సభ్యులు
- వివిధ రాజకీయ పార్టీల నుండి అతిథులను ఆహ్వానిస్తామని వెల్లడి



**అయోధ్య :** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి శుభముహూర్తం ఖరారైంది. వచ్చే ఏడాది జనవరి 21, 22, 23 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారికంగా ప్రధాని నరేంద్ర మోదీకి ఆహ్వానం పంపనున్నట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. వచ్చే ఏడాది జనవరి మూడో వారంలో రామమందిర ప్రారంభోత్సవం జరగనుంది. జనవరి 21, 22, 23 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని చేయాలని నిర్ణయించాము. ఈ వేడుకకు ప్రధాని మోదీని ఆహ్వానిస్తాం. దీనికి ప్రముఖ సాధువులు, ఇతర ప్రముఖులూ హాజరవుతారు అని రామ్ మందిర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ పీటీఐకి తెలిపారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తామని, వివిధ రాజకీయ పార్టీల నుండి అతిథులను ఆహ్వానిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎలాంటి వేదిక లేదా బహిరంగ సభ ఉండవన్నారు. ఈ వేడుకకు 136 సనాతన సంప్రదాయాలకు చెందిన 25,000 మంది హిందూ మత పెద్దల్ని ఆహ్వానించాలని ట్రస్ట్ యోచిస్తోందన్నారు. అలాంటి సాధువుల జాబితాను ట్రస్ట్ సిద్ధం చేస్తోందని, త్వరలో వారికి ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్ సంతకంతో ఆహ్వాన పత్రాన్ని పంపించనున్నట్లు చెప్పారు. అయోధ్యలోని పెద్ద మఠాలలో ప్రముఖ సాధువులందరికీ వసతి కల్పించాలని ట్రస్ట్ ప్లాన్ చేసినట్లు చెప్పారు. ఈ 25,000 మంది సాధువులు, 10,000 మంది ప్రత్యేక అతిథులు విడివిడిగా ఉంటారని చెప్పారు. వీరంతా రామజన్మభూమి ప్రాంగణంలోని పవిత్రోత్సవానికి హాజరవుతారన్నారు. కోవిడ్ 19 మార్గదర్శకాల కారణంగా ఆలయానికి భూమి పూజ కార్యక్రమం 2020, అగస్ట్ 5న చాలా నిరాడంబరంగా జరిగిందన్నారు. రాంలాలా గర్భగుడి నిర్మాణం ముగింపు దశకు చేరుకుందన్నారు.

## మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస..



**ఇంఫాల్:** మణిపూర్‌లో మరోసారి హింస చెలరేగింది. శుక్రవారం అర్ధరాత్రి బిష్ణుపూర్ జిల్లాలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో ముగ్గురు మరణించారు. కుకీ వర్గానికి చెందిన పలు ఇండ్లు అగ్నికి ఆహుతయ్యాయి. మృతులను క్వాక్తా ప్రాంతంలోని మెయిటీ కమ్యూనిటీకి చెందినవారని పోలీసులు తెలిపారు. కొందరు వ్యక్తులు బఫర్ జోన్‌ను దాటి మెయిటీలు ఉండే ప్రాంతాలకు వచ్చారని, అనంతరం వారిపై కాల్పులు జరిపారని వెల్లడించారు. ఘటనా స్థలానికి 2 కిలోమీటర్ల దూరంలో భద్రతా దళాలు ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ఆ ప్రాంతం పూర్తిగా తమ అదుపులో ఉందన్నారు. రెండు రోజుల క్రితం బిష్ణుపూర్ జిల్లాలో సాయుధ బలగాలకు, మైటీ తెగ నిరసనకారుల మధ్య ఘర్షణలు చేలరేగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా అధికారులు పగటిపూట ఆంక్షలు విధించారు.

మూడు నెలల క్రితం మణిపూర్‌లో రెండు తెగల మధ్య హింస చెలరేగింది. అప్పటి నుంచి ఈశాన్య రాష్ట్రం రావణకాష్టంలా రగులుతున్నది. ఇప్పటివరకు ఈ ఘర్షణల్లో 160 మందికిపైగా మరణించారు. ఈ అల్లర్లలో వందలాది మంది గాయపడ్డారు.

## విరిగిపడ్డ శ్రీరంగం ఆలయ గోపురం..



**శ్రీరంగం:** తమిళనాడులో ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీరంగం ఆలయంలో ఉన్న తూర్పు గోపురం శుక్రవారం రాత్రి స్వల్పంగా విరిగిపడింది. అర్ధరాత్రి ఒకటిన్నర సమయంలో గోపురంలోని ఓ భాగం కూలినట్లు స్థానికులు చెబుతున్నారు. గోపురం వద్ద చెల్లాచెదురుగా పడిన శిథిలాలను తొలగించారు. ఆలయ అధికారులు వెంటనే మరమ్మత్తులు ప్రారంభించారు. శ్రీరంగనాథుడి ఆలయం లో మొత్తం 21 గోపురాలు ఉన్నాయి. అయితే కొన్ని రోజుల క్రితమే సుమారు 98 లక్షలతో గోపురాలకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించామని అధికారులు చెప్పారు. గోపురాల్లో చీలికలు వచ్చినట్లు ఆలయ అధికారులకు విన్నవించినా.. వాళ్ళు పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## టమాటా దారిలోనే ఉల్లి..!



**ఢిల్లీ :** టమాట అంటేనే జనాలు వణికి పోతున్నారు. కిలో టమాట ధర ఏకంగా రూ. 200 దాటేసి రూ. 300 వైపు దూసుకుపోతోంది. దీంతో ప్రజలు టమాట జోలికి పోకుండా ఇతర మార్గాలను ఎంచుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఉల్లి కూడా టమాట బాటలోనే వెళ్లే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉల్లి ధరలు తక్కువగా ఉన్నాయని సంతోషించే లోపే ఓ పిడుగులాంటి వార్తల ప్రజలను భయపెడుతోంది. ఉల్లి ధరలు కూడా చుక్కలు చూపించడానికి సిద్ధమవుతున్నాయని తెలుస్తోంది. వచ్చే నెలలో ఉల్లి ధరలు భారీగా పెరగనున్నాయని సమాచారం. ఆగస్టు నెలాఖరు లేదా సెప్టెంబర్ నాటికి ఉల్లి ధరలు భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. క్రిసిల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అండ్ అనలిటిక్స్ అంచనా ప్రకారం వచ్చే నెలలో కిలో ఉల్లి ధర ఏకంగా 60 నుంచి రూ 70కి చేరు అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. ఉత్పత్తి, డిమాండ్ మధ్య ఉన్న అసమతౌల్యం కారణంగా ఉల్లి ధర పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆగస్టు నెలాఖరు నాటికి ఉల్లి ధరలు 150 శాతం పెరుగుతాయని చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కిలో ఉల్లి ధర రూ. 30 వరకు ఉంది. ఈ లెక్కన చూసుకుంటే ఉల్లి ధర నెల రోజుల్లో డబుల్ అవ్వడం పక్కా అని తెలుస్తోంది. ఇక 2020 ఏడాది కంటే దిగువనే ఉల్లి ధరలు కొనసాగుతాయని తెలిపింది. అలాగే ఉల్లి నిల్వ కాలం 2 నెలలు తగ్గాయని క్రిసిల్ తెలిపింది..

ఆగస్టు చివరి నాటికి ఇది మరింత తగ్గే అవకాశం ఉందని వివరించారు. సెప్టెంబర్ నాటికి సరఫరాలు తగ్గి, ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు క్రిసిల్ పేర్కొంది. అయితే అక్టోబర్ నుంచి ఖరీఫ్ పంట వస్తుంది కాబట్టి, దిగుబడులు పెరిగితే ఉల్లి ధరలు మళ్లీ తగ్గుతాయని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా ఆగస్ట్, సెప్టెంబర్ వర్షపాతంపై కూడా ఉల్లి ధరలు ఆధారపడి ఉంటాయని క్రిసిల్ వివరించింది. ఇప్పటికే నిత్యవసర ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతోన్న ప్రజలపై ఉల్లి ధరలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి.

# వాయువ్య సిరియాలో రష్యా వైమానిక దాడులు

**ముగ్గురు మృతి, ఆరుగురికి గాయాలు**



వాయువ్య సిరియాలోని ఒక గ్రామంపై రష్యా యుద్ధ విమానాలు జరిపిన దాడుల్లో ముగ్గురు మరణించారని స్థానిక వర్గాలు శనివారం తెలిపారు. సిరియన్ ప్రతిపక్ష ఎయిర్‌క్రాఫ్ట్ అబ్జర్వేటరీ ప్రకారం, రెండు రష్యన్ యుద్ధ విమానాలు స్థానిక సమయం ఉదయం 10.50 గంటలకు లటాకియాలోని హ్మీమిమ్ ఎయిర్ బేస్ నుండి బయలుదేరాయి, గ్రామంపై నాలుగు వైమానిక దాడులు చేశాయన్నారు.

ఇడ్లిబ్ ప్రావిన్స్‌లోని ఐన్ షిబ్ గ్రామంలో జరిగిన దాడుల్లో మరో ఆరుగురు గాయపడ్డారని సివిల్ డిఫెన్స్ గ్రూప్ అధికారులు తెలిపారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

## రష్యాకు మరో చమురు ట్యాంకర్‌పై ఉక్రెయిన్ డ్రోన్‌లు దాడి

నల్ల సముద్రంలో క్రిమియా సమీపంలోని కెర్చ్ జలసంధిలో రష్యా ఇంధన నౌకపై ఉక్రెయిన్ డ్రోన్లు దాడి చేశాయి. శుక్రవారం రాత్రి జరిగిన ఈ దాడిలో వాటర్ పైప్ లైన్ సమీపంలోని ఇంధన నౌక ఇంజిన్ గదిలో రంధ్రం పడిందని రష్యా అధికారులు తెలిపారు. షిప్‌లోని 11 మంది సిబ్బందిలో ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, పలువురు గాయపడ్డారని చెప్పారు. ఈ నౌకలో రష్యా మిలిటరీకి ఇంధనం సరఫరా అవుతోంది. ఈ దాడికి దాదాపు 450 కిలోల పేలుడు పదార్థాలతో కూడిన సీ డ్రోన్‌ను ఉపయోగించినట్లు అధికారి వెల్లడించారు. ఈ దాడిపై, ఉక్రెయిన్ భద్రతా దళాల మేనేజర్ వాసిల్ మల్ యుక్ మాట్లాడుతూ, ఉక్రెయిన్ ప్రాదేశిక జలాల్లో ఈ రకమైన ప్రత్యేక కార్యకలాపాలు నిర్వహించబడుతున్నాయని, అవి పూర్తిగా చట్టబద్ధమైనవి. దెబ్బతిన్న ఇంధన నౌకను తరలించేందుకు టగ్ బోట్లను మోహరించారు.

## 91 మంది బాలికలపై అత్యాచారం

**ఆస్ట్రేలియా:** 91 మంది బాలికలను లైంగికంగా వేధించి, అశ్లీలంగా వీడియోలు తీసి, వాటిని ఆన్‌లైన్‌లో పెట్టిన ఒకరిని ఆస్ట్రేలియా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిపై 1,600కి పైగా అభియోగాలు నమోదు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ వ్యక్తి చైల్డ్ కేర్ సెంటర్లలో పనిచేసేవారని పోలీసులు తెలిపారు. ఆస్ట్రేలియా, ఇతర కొన్ని దేశాలలోని చైల్డ్ కేర్ సెంటర్లలో పనిచేసిన ఆ వ్యక్తి 15 ఏళ్ల పాటు ఇలా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు పోలీసులు ఆరోపించారు.

45 ఏళ్ల ఆయన్ను 2022 ఆగస్టులో అరెస్ట్ చేశారు. ఆయన వల్ల లైంగిక వేధింపులకు గురైన బాధితులను గుర్తించేందుకు, విచారణ చేపట్టేందుకు పోలీసులకు ఏడాది సమయం పట్టింది. ఇప్పటి వరకు తాము చూసిన అత్యంత దారుణమైన కేసుల్లో ఇదొకటని అధికారులు చెప్పారు. పిల్లలపై ఈ వ్యక్తి 246 సార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని, 673 సార్లు అసభ్యకరంగా వేధింపులు గురి చేశాడని ఆరోపణలున్నాయి.

ఆస్ట్రేలియాలో అత్యంత తీవ్రమైన నేరాలకు గరిష్ఠంగా జీవిత ఖైదు పడే అవకాశం ఉంది. ఈ నెల 21న బ్రిస్బేన్ మెజిస్ట్రేట్స్ కోర్టులో ఆయన్ను హాజరు పరచనున్నారు.

# పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్ట్

**- అవినీతి కేసులో 3 ఏళ్ల జైలు శిక్ష**

**- 5 ఏళ్ల రాజకీయాలకు అనర్హత వేటు**



**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు తీరుగులేని ఎదురుదెబ్బ తగిలింది. తోషాఖానా అవినీతి కేసులో అతడిని దోషిగా ప్రకటిస్తూ ఇస్లామాబాద్‌లోని డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు శనివారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో అతనికి మూడేళ్ల జైలు శిక్ష, ఐదేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడన్నారు. శిక్షతో పాటు లక్ష పాకిస్థాన్ రూపాయల జరిమానా కూడా విధించారు. ఈ జరిమానా చెల్లించకుంటే మరో ఆరు నెలలు జైలులో ఉండాల్సి ఉంటుందని ఇమ్రాన్ హెచ్చరించారు.

**తీర్పు సమయంలోనే అరెస్ట్ వారెంట్..**

మూడేళ్ల జైలు శిక్షను ఖరారు చేస్తూ కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఇమ్రాన్ ఖాన్‌ను క్షణాల్లోనే పోలీసులు అరెస్ట్ చేశారు. లాహోర్‌లోని ఆయన నివాసం నుంచి పోలీసులు అరెస్ట్ చేశారు.

**పాకిస్థాన్ ఎన్నికల్లో ఇమ్రాన్‌కు అనర్హత వేటు**

ఈ ఏడాది ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇమ్రాన్ ఖాన్ అనర్హత వేటు పడింది. ఈ నెల 9వ తేదీన జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఆ తర్వాత 90 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సమయంలో ఇమ్రాన్‌పై అనర్హత వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వచ్చే ఎన్నికల్లో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పోటీ చేస్తారని పీఎం షెహబాజ్ ఇప్పటికే ప్రకటించారు.

# మాయదారి రోగం కరోనా మళ్లీ వచ్చేస్తోంది..

**- శరవేగంగా వ్యాపిస్తోన్న కోవిడ్ కొత్త వేరియంట్ -**

**లండన్:** కోవిడ్ 19 వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కరోనా ప్రభావం క్రమంగా తగ్గుముఖం పట్టింది, మరణాలు కూడా తగ్గాయి. నాటి భయానక సందర్భాల నుంచి ప్రపంచం మొత్తం బయటపడింది. కానీ ఈ సంతోషం ఎక్కువ కాలం ఉండదా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం విస్తరిస్తోన్న కొత్త వేరియంట్ ఇందుకు కారణంగా చెప్పొచ్చు. కరోనా వైరస్‌లో కొత్తరకం వేరియంట్ ఇప్పుడు బ్రిటన్‌ను వణికిస్తోంది. కరోనా ముగిసింది అనుకుంటున్న సమయంలో కొత్త వేరియంట్ భయపెడుతోంది. ఇంతకీ ఈ వేరియంట్ ఎక్కడ వెలుగులోకి వచ్చిందంటే..

2020లో చైనాలో మొదలైన ఈ వైరస్ యావత్ ప్రపంచాన్ని చుట్టేసింది. వేలాది మంది ప్రజలు పిట్టల్లా రాలిపోయారు. లాక్‌డౌన్‌తో ప్రపంచమే స్తంభించి ఎక్కడి కార్యక్రమాలు అక్కడ నిలిచిపోయాయి. వైద్య రంగం మొదలు, ఆర్థిక



రంగం వరకు కుదేలైంది. వైరస్ కారణంగా ప్రతీ రంగంపై ప్రతికూల ప్రభావం పడింది.

అయితే ఈ కొత్త వేరియంట్ ఎరిస్‌గా వర్గీకరించబడింది. దీని తాలూకా కేసులు మొదటిసారిగా జూలై 3 గుర్తించబడ్డాయి. ఇది నెమ్మదిగా పెరుగుతుండటంతో, ఆరోగ్య అధికారులు తీవ్ర భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వృద్ధులు ఆసుపత్రుల పాలవుతున్న వారి సంఖ్య పెరుగుతోందన్నారు. బ్రిటన్‌లో విస్తరిస్తోన్న కొత్త వేరియంట్ ఇందుకు కారణంగా చెప్పొచ్చు. కరోనా వైరస్‌లో కొత్తరకం వేరియంట్ ఇప్పుడు బ్రిటన్‌ను వణికిస్తోంది. ఒమిక్రాన్ వేరియంట్ నుంచి పుట్టుకొచ్చిన ఈజీ 5.1 అనే ఈ కొత్త రకం వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతూ ప్రజలను భయభ్రాంతులను చేస్తోంది.

కేవలం బ్రిటన్‌లోనే కాదు అంతర్జాతీయం గానూ ఈ కేసులు పెరుగుతున్నట్టు చెబుతున్నారు. వ్యాక్సిన్ తీసుకున్నా, అంతకుముందు కరోనా నుంచి వచ్చి, తగ్గిన వారు కూడా ఈ కొత్త వేరియంట్‌తో జాగ్రత్తగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. ఈ కొత్త వేరియంట్‌తో తీవ్రమైన ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం లేదని అభిప్రాయపడుతున్నారు.

# బంగ్లాదేశ్‌లో ఫుట్‌బాల్ క్రీడాకారిణులకు తీవ్రమైన బెదిరింపులు




**ఖుల్నా:** బంగ్లాదేశ్‌లో, ఖుల్నాకు చెందిన మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులు ప్రాక్టీస్ సమయంలో షార్ట్ వేసుకున్నందుకు కొట్టబడ్డారు. ఖుల్నా డివిజన్‌లో జూలై 29వ తేదీన ఈ సంఘటన జరిగింది, నలుగురు అమ్మాయిలు - సాదియా నస్రిన్, మంగళి బాగ్చీ, హజెరా ఖాతున్, జాయి- అండర్-17 ఖుల్నా డివిజనల్ ఫుట్‌బాల్ జట్టు సభ్యులందరూ షార్ట్‌లు, ధరించినందుకు కొంతమంది వ్యక్తులచే దాడికి గురయ్యారు. ఫుట్ బాల్ ఆడుతున్నాను.

దాడి చేసిన వారు తమపై యాసిడ్ దాడులతో పాటు వారి కుటుంబాలను దెబ్బతీస్తారని, తమపై తప్పుడు కేసులు పెడతామని బెదిరించారని బాధితులు తెలిపారు. బాలికలు ఇప్పుడు తమ ప్రాణాలకు భయపడి, తమ కుటుంబ సభ్యుల భద్రత గురించి ఆందోళన చెందుతూ ప్రతిరోజూ గడుపుతున్నారు.

సంఘటన జరగడానికి ముందు, అకాడమీలో కనీసం 30 మంది ఆటగాళ్ళు రోజువారీ ప్రాక్టీస్‌లో చేరేవారు. ప్రస్తుతం 10-15 మంది ఆటగాళ్ళు వస్తున్నారని బాధిత ఫుట్‌బాల్ క్రీడాకారులలో ఒకరు హాజెరా ఖాతున్ చెప్పారు.

బంగ్లాదేశ్‌లోని 35 మహిళా సంఘాలు నిన్న మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులపై స్త్రీద్వేషపూరిత దాడిని ఖండించాయి, దోషులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖుల్నా ప్రెస్‌క్లబ్ ముందు మానవహారంగా ఏర్పడిన సంస్థలు, బాధితులకు న్యాయం చేయాలని, దాడి చేసిన వారిని ఆదర్శప్రాయంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హోంమంత్రికి వినతిపత్రం అందజేశారు.



# యూట్యూబర్ కారణంగా న్యూయార్‌లో అల్లర్లు

**న్యూయార్క్:** అమెరికాలో ఓ యూట్యూబర్ కారణంగా న్యూయార్క్ వీధులు శుక్రవారం సాయంత్రం యుద్ధభూమిగా మారింది. లైవ్ స్ట్రీమింగ్ కార్యక్రమంలో ఉచిత బహుమతుల ప్రకటన న్యూయార్క్‌లో ఉద్రిక్తతలకు దారితీసింది. యువకులు తరలిరావడంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అల్లర్లు చెలరేగడంతో, వారిని నియంత్రించడం పోలీసులు రంగంలోకి దిగ్గాల్సి వచ్చింది. ఈ ఘటనలో యూట్యూబర్‌తో సహా పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

21 ఏళ్ల కై సెనట్ ప్రసిద్ధ యూట్యూబర్, ఇన్‌స్టాగ్రామ్, ట్విచ్ వంటి సోషల్ మీడియాలో అతనికి మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. తనను కలవాలంటే మ్యాన్ హట్టన్‌కు రావాలని, లైవ్ స్ట్రీమింగ్ ప్రోగ్రామ్‌లో ప్లే స్టేషన్ కన్సోల్‌తో సహా ఉచిత బహుమతులు ఇస్తానని సెనట్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అత్యంత ప్రజాదరణ పొందిన సెనేట్ పోస్ట్‌కు స్పందించిన సుమారు 2000 మంది యువకులు శుక్రవారం సాయంత్రం ప్రాంతానికి వచ్చారు. భారీగా తరలివచ్చిన యువతతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. ఒకరినొకరు తోసుకున్నారు. కాలనీల్లో కార్లను ధ్వంసం చేశారు. భవనాలపైకి ఎక్కి నినాదాలు చేస్తూ సీసాలు విసిరారు. వారిని



అదుపు చేసేందుకు ప్రయత్నించిన పలు వురు పోలీసులకు గాయాలయ్యాయి. ఆందోళనకారుల్లో కొందరిని అరెస్టు చేశారు. భద్రత దృష్ట్యా, యూట్యూబర్ సెనేట్ కూడా విచారణలో ఉంది.